PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు

వ్యవస్థాపక: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:44 22.10.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

అతిథి మర్యాదల హడావుడిలో పడి..

అసలు సంగతి మర్చిపోయారా?

నక్సలైట్లతో జరిపిన తొలి దశ చర్చలు ముగిశాయి. పచ్చగడ్డి, పాలు త్రాగితే ఆరోగ్యానికి శ్రేష్టమని పెద్ద పులికి నచ్చ చెప్పజూస్తే ఏమి జరుగుతుందో ఇక్కడా అదే జరిగింది. నిజానికి వీటిని చర్చలు అనడం కూడా సబబు కాదేమో. ఒక వివాదాస్పద అంశంపై రెండు పక్షాల వారు కలిసి మాట్లాడుకుంటే చర్చలు అవుతాయి. కానీ ఇక్కడ జరిగిందంతా ఏక పక్షమే. నక్సలైట్లు తామేమి మాట్లాడాలో, ఎట్లామాట్లాడాలో స్పష్టమైన అవగాహనతో వచ్చారు. అజెండా తయారు చేసుకుని, ముందుగా ప్రకటించారు. కానీ ప్రభుత్వం దగ్గర ఏదీ లేదు. నక్సలైట్లు చెప్పింది శ్రద్ధగా విని; స్కూల్ పిల్లవాడి వలె బుద్ధిగా నోట్స్ వ్రాసుకోవడం మాత్రమే చేశాడు హోంమంత్రి. నక్సలైట్లకు స్వాగత సత్కారాలు, అతిథి మర్యాదలు చేయడం; చికెన్ పులుసు, మటన్ కుర్మా వండి వడ్డించడం; పడక గదులలో దుప్పట్లు మార్చడం; పోలీసుల చేత ఊడిగం చేయించడం; మర్యాద లోపిస్తే సస్పెండ్ చేస్తానని బెదరించడం వంటి ఇంపార్టెంట్ విషయాలలో నిమగ్నమై, అజెండా తయారు వంటి ప్రధాన అంశాన్ని ప్రక్కన పెట్టేశారాయన. భద్రంగా తాళం వేసి గొళ్లెం పెట్టడం మర్చి పోవడం అంటే ఇదే. చర్చల తలంపు కల్గిందే - శాంతి కోసం. కానీ నాలుగు రోజుల చర్చలలో ఆ అంశమే ప్రస్తావనకు రాలేదు.

శాంతి నెలకొనాలంటే హింస మానాలి; హింస వుండకూడదంటే తుపాకులు వదిలేయాలి. కానీ నక్సలైట్లు తుపాకుల మాట విన్నడితేనే ముఖం చిట్లించారు. ఈ చర్చల ద్వారా ఏదైనా ఫలితం రాబట్టాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుండి వుంటే తుపాకులు, హింస, శాంతి వంటి అంశాల ప్రాతిపదికన చర్చలు ప్రారంభించి వుండాలి. తుపాకులు వదలాలంటే, శాంతి నెలకొల్పాలంటే, హింస మానుకోవాలంటే మీకేమి కావాలో చెప్పండి అని నక్సలైట్లను అడిగి వుండాలి. అందుకు వారు చెప్పిన సమాధానాలు లేదా షరతులపై చర్చ జరిగి వుండాలి. కానీ నక్సలైట్లు చాలా తెలివిగా ప్రభుత్వాన్ని తమ బుట్టలో వేసుకున్నారు. తుపాకుల అంశాన్ని ప్రక్కన పెట్టి తతిమావన్నీ మాట్లాడుకుందామని నచ్చ చెప్పి; తమ ఉద్యమ ప్రచారానికి, ప్రజాకర్షణకు వీలున్న అంశాలను మాత్రమే చర్చలకు పెట్టారు. వారి సమయోచిత చతురత ముందు ప్రభుత్వ మేధస్సు నీరుకారి పోయింది. నక్సలైట్లు ఊరు వదిలిన తర్వాత కానీ తన తప్పు తెలుసుకున్నట్లు లేదు ప్రభుత్వ నేతలు. చర్చల ఫలితాలపైన, రెండవ విడత పైనా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేసిన నిర్వేదనా పూర్వక వ్యాఖ్యలు ఆ నిజాన్ని బయట పెట్టాయి. నక్సలైట్లు అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా; ఎవరినో సంతృప్తి పరచడానికి డిమాండ్లు పెట్టారు వంటి వ్యాఖ్యలు చేశారాయన. ఆయుధాలు చర్చనీయాంశం కాదు అనే నక్సల్ వాదనను, భూపరిమితిని తగ్గించాలన్న ప్రతిపాదనను నిర్ద్వందంగా తిరస్కరించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ చర్చల వల్ల ఏమి ప్రయోజనం అనే ప్రశ్నను ఆయనే వేసినట్లైంది.

అయితే హోంమంత్రి ధోరణి మాత్రం వేరొక రకంగా వుంది. ఆయుధాలకు సంబంధించిన ఏడవ క్లాజ్‌ను ప్రస్తుతానికి ప్రక్కన పెట్టి, తతిమా వాటిని మాట్లాడుకుందాం అని నక్సలైట్లు చెప్పారు కాబట్టి దాని మీద పట్టుబట్ట లేదని ప్రకటించాడు హోంమంత్రి. ముందు గోడలు కట్టి, శ్లాబు పోసుకొందాం; ఆ తర్వాత పునాది గురించి ఆలోచిద్దాం అన్నట్లుంది ఆయన ప్రకటన.

పైనే చర్చలను కేంద్రీకరించి వుంటే బాగుండేది. ఇందులో నక్సల్ నేతల తప్పు ఎంత మాత్రం లేదు. మొదట నుంచి వారు తమ ఉద్దేశాలను తేట తెల్లంగా చెప్తూనే వున్నారు. "ఉద్యమ మౌలిక స్వరూప స్వభావాలను సమీక్షిం

చర్చల విషయంలో ప్రభుత్వానికి స్పష్టత వుండి వుంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. ఆయుధాలు వదలి, రాజ్యాంగ బద్ధంగా రాజకీయాలు నిర్వహించుకోవడానికి నక్సల్స్‌కు ఏమి కావాలో అడగడం

చుకోవడానికి, ఆయుధాలు వదలడానికి మేము రావడం లేదు; ప్రజలకు సంబంధించిన కొన్ని సమస్యలనైనా ఈ చర్చల ద్వారా పరిష్కరించవచ్చునన్న ఉద్దేశం

తరువాయి 6వ పేజీలో

నక్సల్ చర్చలలో హోం మంత్రి

హీరోనా? జీరోనా?

నక్సల్స్‌ను చర్చలకు పిలిచింది అధికారికంగా రాజశేఖరరెడ్డి ప్రభుత్వమే అయినా ఆ బరువు సమస్తం మోసిన వాడు హోం మంత్రి జానారెడ్డి. చర్చలకు ముందుగా నక్సల్స్ ప్రతినిధులతో మాట్లాడి విధి విధానాలను రూపొందించడం దగ్గర నుంచి, చివరి రోజు నక్సల్ నేతలను భద్రంగా అడవులకు సాగనంపే వరకు మొత్తం బాధ్యత ఆయనదే. అందువల్ల ఈ మహత్తర నాటకంలో ఆయన పాత్ర ఏమిటి, అందులో విజయం పాలు ఎంత అనే సమీక్ష జరగడం మామూలు. చర్చలు ముగిసిన తర్వాత రాజకీయ పరిశీలకులకు ఉబుసుపోక అంశం ఇదే ఇప్పుడు. ఈ ప్రక్రియలో ఆయన హీరోగా తేలాడా లేక జీరోగా మిగిలాడా అన్న వాదనలు కొనసాగుతున్నాయి.

సిపిఐ మావోయిస్టు నేత రామకృష్ణ మాటల ప్రకారం చూస్తే జానారెడ్డిగారు హీరో క్రిందనే లెక్క. తమను హోం మంత్రి చాలా బాగా చూసుకున్నాడని; అతిథి మర్యాదలే కాక, చర్చలలో తాము చెప్పిందల్లా బుద్ధిగా వినడం; తమకు సేఫ్ ప్యాసేజ్ కల్పించడం; కాపలా పెట్టించడం వంటి చర్యలన్నీ తమకెంతో సంతోషం కల్గించాయని సూచన

తరువాయి 7వ పేజీలో

చెన్నారెడ్డి త్రిసూత్ర పథకమే శరణ్యం

నక్సల్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్చల ప్రక్రియ మొదలు పెడితే, కేంద్రం అధ్యయన పర్వం ప్రారంభించింది; ఇవి రెండు కాకతాళీయంగా జరిగినవే తప్ప ఒక దాని వల్ల మరొకటి ప్రభావితమైనవి కావు. ఎన్నికల సమయంలో రాజశేఖరరెడ్డి వలె ఏఐసిసి కూడా నక్సల్స్ తదితర తీవ్రవాద అంశాలను తన మ్యానిఫెస్టోలో ప్రస్తావించింది; దానికి తదుపరి చర్యగా మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం రూపకల్పన చేసిన కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో కూడా ఈ అంశానికి స్థానం కల్పించారు. దాని అమలులో భాగంగా సోనియా గాంధీ ఏఐసిసి తరపున నక్సల్ సమస్య అధ్యయనం; కార్యాచరణ రూపకల్పనకు ఒక టాస్క్‌ఫోర్స్ నియమించారు. దానికి ఆంధ్రాకు చెందిన మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి నేతృత్వం కల్పించారు. ప్రతిష్టాకరమైన సంఘం ఇది. ఛత్తీస్‌ఘడ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్‌జోగి; బీహార్‌కు చెందిన ఎమ్మెల్యే, మాజీ ఐపిఎస్ అధికారి నిఖిల్‌కుమార్ సిన్హా; ఏఐసిసి కార్యదర్శి, ఒరిస్సా మాజీ మంత్రి ఆర్.రామచంద్రకుంతియా వంటి సీనియర్ కాంగ్రెస్ నేతలున్నారు. నక్సల్ సమస్య మూలాలు ఎక్కడ వున్నాయి, దాన్ని నిర్మూలించడానికి రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు చేపట్టడం అవసరం అనే సూచనలు చేయడం ఈ సంఘం పని. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని నక్సల్స్ సమస్యపైనా వీరు పరిశీలన జరుపుతారు. ఇంత కీలక సంస్థకు శశిధర్‌రెడ్డిని నియమించడం చాలా పెద్ద విశేషం. అందుకు కారణం ఆయన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కుమారుడు కావడం ఒక్కటే కాదు. చెన్నారెడ్డి హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నక్సల్స్ పట్ల అనుసరించిన సంచలనాత్మక విధానాలు శశిధర్‌రెడ్డి ప్రమేయంతో జరిగాయన్న అభిప్రాయం కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి వుండడం; ఇటీవలి కాలంలో కూడా ఆయన నక్సల్స్ సమస్య పట్ల తనంతట తానుగా తరచూ సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తుండడంతో ఈ సమస్యపై ఆయనకు సమగ్ర అవగాహన వుంది అన్న ఉద్దేశంతోనే ఈ నియామకం జరిపారు సోనియా గాంధీ.

> నక్సల్ సమస్యపై కేంద్ర టాస్క్‌ఫోర్స్ అధినేత మర్రి శశిధర్‌రెడ్డి అభిప్రాయాలు జమీన్‌రైతుకు ప్రత్యేకం

నక్సల్స్‌తో చర్చలు జరుగుతున్న కీలక సమయంలో ఈ నియామకం పొందిన శశిధర్‌రెడ్డి గారు ఈ సమస్యపై ఎటువంటి వ్యక్తిగత అభిప్రాయాలు కల్గి వున్నారో తెలుసుకోవడం కోసం 'జమీన్‌రైతు' ప్రతినిధి ఆయనతో ముచ్చటించడం జరిగింది. రాష్ట్రంలో నక్సల్స్

తరువాయి 6వ పేజీలో

డా॥ కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

దంత వైద్యరంగంలో
అగ్రగామి సంస్థ అయిన
డా॥ కొండారెడ్డి దంత వైద్యశాలలో
మద్రాసు రామచంద్ర యూనివర్సిటీలో
మాస్టర్ డిగ్రీలో యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకు సాధించి
అత్యంత ఆధునిక ప్రక్రియలు చేయు
నైపుణ్యత కలిగిన
డా॥ దివ్యారెడ్డి ని
ఇక ప్రతి నిత్యము
మా హాస్పిటల్ నందు సంప్రదించవచ్చు
అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.



డా॥ దివ్యారెడ్డి
M.D.S. (Orthodontics)
(పలు వరసలు, హెచ్చుతగ్గులు సరిచేయు స్పెషలిస్టు)

డా॥ కొండారెడ్డి
డా॥ మదన్ మోహన్‌రెడ్డి
బృందావనం, నెల్లూరు. ఫోన్: 2327235

నుణుగుడు

* కాఫీ టు తార్నే
* టీవీ ఛానళ్లకెందుకింత రక్త దాహం?

సిపిఐ మావోయిస్టు నేతలు రామకృష్ణ, సుధాకర్; జనశక్తి నేతలు అమర్, రియాజ్‌లు పది రోజుల ప్రభుత్వ అతిథ్యాన్ని తనివి తీరా అనుభవించి, క్షేమంగా అడవులకు చేరిపోయారు. వారు ఇక్కడున్నన్ని రోజులు వారి గురించి తప్ప, మరొక వూసే లేదు జనానికి. పత్రికలు, టివి ఛానళ్లు వారి వార్తలు, విశ్లేషణలతో ఊదరగొట్టి పారేశారు. వారేమి చేసినా, ఎవరితో మాట్లాడినా పోటీలు పడి మరీ లైవ్ టెలికాస్ట్ చేశారు. రాష్ట్రంలో నక్సల్ ఉద్యమం మొదలై ఐదేళ్ల నుంచి నడుస్తున్నా ఇంతటి ప్రచారం ఎప్పుడూ లేదు. నక్సల్ నేతల జీవన శైలిని అంత దగ్గరగా పరిశీలించే అవకాశం ప్రజలకు లభించడం కూడా ఇదే ప్రథమం. నక్సల్ నేతల రూపం ఎట్లా వుంటుందో; వారి నడక ఎట్లా వుంటుందో; వారెటువంటి దుస్తులు ధరిస్తారో; ఏమి తింటారో, ఏమి మాట్లాడతారో ఎవరికీ తెలియదు కదా? ఎప్పుడైనా పత్రికలలో ఫోటోలు ప్రమరితమైనా - వీపు మాత్రమే కన్పించేటట్లు

డోలేంద్ర

జాగ్రత్త పడేవారు ఈ నేతలు. అది కూడా పూర్తి మిలిటరీ యూనిఫారంలోనే. కానీ ఈ పది రోజులలో ప్రసార సాధనాల పుణ్యమా అని వారి జీవన శైలి సమస్తం తేటతెల్లమైంది.

మామూలు మధ్య తరగతి రాజకీయవాదులకు, వీరికి పెద్దగా తేడా కన్పించలేదు - రూపు రేఖా విలాసాలలో. వారు వేసినవన్నీ రెడీమేడ్ దుస్తులే. మిలిటరీ యూనిఫారం తప్ప మరొకటి ధరించే అలవాటు లేని వారు కాబట్టి, మొదటి సారిగా బయట ప్రపంచంలోకి వస్తున్నారు కాబట్టి, రెడీమేడ్ దుస్తులు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేకపోయి వుండవచ్చు. విప్లవ సిద్ధాంతం ప్రకారం విప్లవ కారులెవరికీ బంధు ప్రేమ వుండకూడదు. కానీ విప్లవకారులు కూడా మనుషులే కదా? రామకృష్ణ నుంచి అమర్ వరకు అందరు నేతలు తమ తమ బంధువులను, స్నేహితులను కలుసుకోవడానికి; వారితో ముచ్చటించడానికి; వారి ఆత్మీయతను అనుభవించడానికి చాలా ఇష్టం చూపారు. ఈ విషయంలో వారికి, సగటు రాజకీయవాదులకు అట్టే తేడా నాకైతే కన్పించలేదు. అడవులలో నుంచి బయటకు రాగానే వారి చేతిలో కిన్లే కంపెనీ నీళ్ల సీసాలు కన్పించడం మాత్రమే కొంత ఎబ్బెట్టుగా వుండింది. పీపుల్స్‌వార్ ఉద్యమంలో బహుళజాతి కంపెనీల బహిష్కరణ ఒక భాగం. కోకాకోలా వంటి కంపెనీలు వచ్చి చెంకాయ నీళ్లు, రంగు నీళ్ల సోడాలు అమ్మే వారి జీవనోపాధి పోయిందని పాటలు పాడడం గద్దర్‌కు అలవాటు. అదే ఉద్యమ నేతలు అదే నీళ్ల సీసాలు చేత పట్టుకుని వేదికల మీద కన్పించడం, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సమంజసం కాదు కదా?

ఈ నేతలు తమ వాదనలతో ప్రభుత్వాన్ని ఎంత వరకు మెప్పింపగలిగారో తెలియదు కానీ - తమ ప్రచారంతో సాధారణ జనాన్ని మాత్రం వోషంగా ఆకర్షించారు. ఏ సమస్య అయినా సరే - మంజీరా అతిథి గృహానికి వెళ్లి చెప్తే తీరిపోతుంది అనే అభిప్రాయంతో తండోపతండాలుగా ఎగబడ్డారు జనం. భార్యాభర్తల వివాదాల నుంచి, వాసవి బ్యాంక్ డిపాజిటర్ల గోడు వరకు రకరకాల సమస్యలు నక్సల్ నేతల వద్దకు వచ్చాయి. వందలాది అర్జీలను స్వీకరించారు వారు. అర్జీ ఇచ్చే ప్రతి వాడూ చెప్పిన మాట - "మీరొక మాట చెప్పండన్నా, మా పని అయి పోతుంది" - అని. క్రింది స్థాయి తహసిల్దారుకు అర్జీ పెట్టిన కాపీ టు కలెక్టర్, కాపీ టు చీఫ్ మినిస్టర్ అని వ్రాయడం చాలా మందికి అలవాటు. మంజీరా గెస్ట్‌హౌస్ సందడి చూసిన తర్వాత అన్పించింది - రాష్ట్రంలో ఇక ఎవరూ ఏ అర్జీ పెట్టినా క్రింద కాపీ టు ఆర్కే, అని వ్రాస్తారేమోనని. అంతగా అర్జీదారులను ప్రభావితం చేశాడు రామకృష్ణ.

తమ వద్దకు సమస్యలతో వచ్చిన జనాన్ని చూస్తే - పార్లమెంటరీ ప్రజాస్వా

తారువ 7వ పేజీలో

నెల్లూరు గౌరవం పెంచిన వెంకయ్యను నెల్లూరీయులు ఎప్పటికీ మర్చిపోరు!

బిజెపి జాతీయ అధ్యక్షుడు వెంకయ్య నాయుడు వున్నట్టుండి పదవి నుంచి తప్పుకున్నారు. ఉరుము లేని పిడుగు వలె వచ్చింది వార్త. ముందుగా ఎటువంటి సూచనా లేదు. ఎవరూ దాని గురించి మాట్లాడలేదు; ఏ పత్రికలోనూ ఊహాగానం రాలేదు. ఒకే ఒక గంట వ్యవధిలో ఆయన రాజీనామా చేయడం, దాన్ని బిజెపి కార్యవర్గం ఆమోదించడం, కొత్త అధ్యక్షుడుగా ఎల్‌కె అద్వాని పేరు ప్రకటించడం చకచకా జరిగిపోయాయి.

ఈ పరిణామం ఇంత హఠాత్తుగా ఎందుకు జరిగింది? ఆయనంతట ఆయన తప్పుకున్నాడా? లేక పార్టీ నుంచి ఒత్తిడికి తలవొగ్గాడా? మహారాష్ట్ర ఫలితాలకు ఆయన బాధ్యత అనడం సమంజసమా? వంటి ప్రశ్నలు జాతీయ రాజకీయాలకు సంబంధించినవి. ఎక్కడో ఢిల్లీ స్థాయిలో జరిగే రాజకీయ మర్మాలను రెండువేల కిలోమీటర్ల దూరంలోని నెల్లూరు గల్లీలలో కూర్చొని మనం చర్చించుకోవడం అసంభవం. ఆ అర్హత మనకు వుందా లేదా అన్న ప్రశ్న కంటే - అందుకు అవసరమైన సమాచారం మన వద్ద వుండదు అన్నది మాత్రం అంగీకరించి తీరాలి. ఢిల్లీ రాజకీయాలే అంత. ఏ రోజు ఎవరికి అందలం దొరుకుతుందో, ఏ రోజు ఎవరు భూస్థాపితమై పోతారో పసిగట్టడం పరమాత్మకు కూడా అలివి కాదు. మొగల్ పాదుషాల కాలం నుంచి ఈనాటి వరకు ఆ అంతఃపుర రహస్యాలు కనిపెట్టగలిగిన వారు లేరు.

అయితే నెల్లూరుకు సంబంధించినంత వరకు వెంకయ్య నాయుడు గారి పదవీ నిష్క్రమణ చాలా విచారం కల్గించే పరిణామం. జాతీయ స్థాయికి ఎదిగిన ఏకైక నెల్లూరు నాయకుడు వెంకయ్య నాయుడు. కేంద్రమంత్రులుగా పని చేసిన వారు చాలా మందే వున్నప్పటికీ జాతీయ పార్టీకి జాతీయ అధ్యక్షుడు కావడం అనేది అబ్బురము, అపూర్వము, అపూర్వమైన విజయం. ఆ మాటకొస్తే ఆ స్థాయినందుకున్న ఆంధ్రులనే వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. కాసు బ్రహ్మానందరెడ్డి, పివి నరసింహారావు, భోగరాజు పట్టాభిసీతారామయ్యలకు మాత్రమే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షత వరించింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా పనిచేసినా కాంగ్రెస్ అధ్యక్షుడు మాత్రం కాలేక పోయారు. ఇప్పటి పరిస్థితులలో ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ఒకటే. రెండు పార్టీలూ సమ స్థాయిలో, సమ ఉజ్జీలుగా వున్నాయి. అందులోనూ బిజెపి - ఉత్తర భారతదేశ పార్టీ. వారికి ఇక్కడ వునికే తక్కువ. పైగా బ్రాహ్మణ ఆధిపత్యం జాస్తి. బ్రాహ్మనేతరుడిని తమపై స్థానంలో చూడడం బిజెపి బ్రాహ్మలకు అలవికాని విషయం. అటువంటి పరిస్థితులలో ఆ స్థాయిని అందుకున్నాడు వెంకయ్య నాయుడు. నిజంగా పూర్వజన్మ సుకృతమే అది. అట్లని ఆయన కృషి లేదని కాదు. మెట్టు మెట్టుగా నెల్లూరు నుంచి ఢిల్లీకి ఎదగడంలో ఆయన చూపిన ప్రతిభ, పడిన కష్టం, అనుభవించిన ఎగుడు దిగుడు జీవితానుభవాలు అన్నీ ఇన్నీ కావు. ఎవరో నిచ్చెన వేస్తే పైకి ఎక్కలేదాయన. తానే ఒక్కొక్క నిచ్చెన మెట్టు నిర్మించుకుని పైకి ఎగబ్రాకిన వాడు.



వెంకయ్యనాయుడు ఆ పదవిలోకి వచ్చినాడు సంతోషించని నెల్లూరీయుడు లేడు. తామే అందలం ఎక్కించినంతగా సంబర పడ్డారు కొందరు. ఆయన వల్ల తమకు ఏదో ఉపకారం జరుగుతుంది అన్న ఆశతో కాదు - మనవాడి ఎదుగుదల మనకు కూడా గౌరవమే కదా అన్న భావనతో. అయితే వెంకయ్య నాయుడు నెల్లూరీయులు తనపై చూపిన ప్రేమకు తగిన ప్రతిఫలమే ఇవ్వడానికి ప్రయత్నించాడు. నెల్లూరు చరిత్రలో ఆయన వలె నెల్లూరు అభివృద్ధి కోసం తాపత్రయ పడిన నాయకుడు మరొకరు లేరు. ఏసి సుబ్బారెడ్డి, నేదురుమల్లి జనార్దనరెడ్డిలను మించిపోయాడాయన ఈ విషయంలో. ఢిల్లీలో వున్న ఆయన దృష్టి, ధ్యాస, మనసు ఎప్పుడూ నెల్లూరు మీదే వుండేవి. ఏ ప్రభుత్వ విభాగంలో ఏ చిన్న ప్రాజెక్టు వుందని తెలిసినా దాన్ని నెల్లూరుకు తరలించ చూసేవాడు. కేంద్రమంత్రి అన్న ప్రతి వాడినీ సతా

తారువ 7వ పేజీలో

మా ప్రియమైన పాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు, ఏజంట్లకు, ట్రాన్స్‌పోర్టు యజమానులకు,

శ్రేయోభిలాషులకు మరియు మా సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు

దశరా శుభాకాంక్షలతో

డొక్ల డైరి వారి నూతన ఉత్పత్తులు

మీగడపాలు, స్టాండర్డైజ్డ్ మిల్క్

ప్రస్తుతం మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి.

FOR A HEALTHIER LIFE

ISO 9001-2000 & HACCP (Food Safety) CERTIFIED

DODLA DAIRY



Main Dairy Plant: Devarapalem Village, Nellore Rural, Nellore - 524 004, A.P., Ph: 0861 - 2399790 / 91 / 92, Fax: +91-861-2399793.

Nellore Branch : Kanakamahal Centre, Nellore - 524 001, A.P. Ph: 0861 - 2335561

వీరప్పన్ అంతం

వీరప్పన్ కథ ముగిసింది; ముప్పై ఐదేళ్ల పాటు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలను, ప్రజలను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన ఒక భయానక మానవ మృగం అంతరించింది. నిజంగా మృగ ప్రాయుడే వీరప్పన్. కర్కశత్వానికి, కసాయితనానికి పర్యాయపదంగా బ్రతికాడు. రాక్షసత్వానికి, అమానవత్వానికి ఆనవాలుగా వ్యవహరించాడు.

అయితే అతడిలో కొన్ని అసాధారణ విద్యలున్నాయి. ఏకబిగిన, రోజుకు నలభై నుంచి అరవై కిలోమీటర్ల దూరం నడవగలడు; మధించిన మత్త గజాన్నైనా ఒకే ఒక తూటాతో నేల కూల్చగలడు; కోతి కంటే సునాయాసంగా నూరడుగుల ఎత్తున్న చెట్టును ఎక్కగలడు; ఆ కొమ్మల మీదే నిద్ర పోనూ గలడు; అడవి జంతువుల కూతలను పసిగట్టడమే కాదు, వాటిని మిమిక్రీ చేయడంలో ఆరితేరిన వాడు; ఏనుగుల గుంపు తనకు ఎదురు వచ్చినా చలించని ధైర్యశాలి. ఈ విద్యలే అతడిని ముప్పై ఐదేళ్ల పాటు పోలీసులకు దొరకకుండా తప్పించుకునేట్లు చేశాయి. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలోని సత్యమంగళం అడవి అతడికి కార్యస్థానం. ఆరువేల కిలోమీటర్ల విస్తీర్ణం కల్గిన విశాల ప్రాంతం అది. పచ్చని ప్రకృతి రమణీయతకు, సుగంధాలు విరజిమ్మే చందన వృక్షాలకు, మందలు మందలుగా తిరిగే ఏనుగులకు నివాసం ఆ అడవి. పదిహేడేళ్ల పసి ప్రాయంలోనే అతడికి అడవి కొల్లగొట్టే దురలవాటు అబ్బింది. ఆ చిన్నతనంలోనే ఏనుగులను వేటాడడం నేర్చుకున్నాడు. తాను చంపిన ఏనుగు దంతాలను కొనుగోలు చేసే వ్యాపారులు దొరకడంతో అదే అలవాటుగా మారింది. అడ్డు చెప్పిన అటవీ అధికారులు, సిబ్బందిని కర్కశంగా చంపి పారేసేవాడు. కొన్నాళ్లకు ఏనుగుల సంతతి అంతరించడంతో చందన వృక్షాల మీదకు మళ్లింది దృష్టి. విలువైన వృక్షాలను అతడి చేత నరికించి, విదేశాలకు ఎగుమతి చేసే స్మగ్లర్లు తయారయ్యారు. ఆ అటవీ సంపదను అడవి దాటించడంలో అతడికి ఎందరో అధికారులు, రాజకీయవాదులు, పోలీసుల సహకారం లభించింది. మధ్యలో ఒకటి రెండు సార్లుపోలీసులు అరెస్టు చేసినా సులభంగా తప్పించుకోగలిగాడు. తన అరెస్టుకు కారకులైన ప్రతి ఒక్కరిని వెతికి, వేటాడి చంపాడు. ఈ ధన దాహం, రక్త దాహం మితిమీరి బయటి ప్రపంచంలో రచ్చ రేగడంతో తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు వీరప్పన్‌ను పట్టుకోవడానికి నడుము బిగించాయి. కానీ అప్పటికే అతడు రాటుదేలి పోయాడు. మనుషులను చంపడంలో అతడి కర్కశత్వం గురించి కథలు కథలుగా చెప్తారు. లొంగి పోవడానికి సిద్ధంగా వున్నానని నమ్మించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అటవీ అధికారి శ్రీనివాస్‌ని అడవిలోకి రప్పించి, చంపిన తీరు వింటే ఒళ్లు జలదరించి పోతుంది. పెద్దగా వెర్రి కేకలు వేస్తూ, నన్ను పట్టుకోవడానికి ప్రయత్నించిన చెయ్యి ఇదే కదా అని మొదట చెయ్యి నరి[illegible]కాడట; ఆ తర్వాత నా గురించి మాట్లా[illegible]డిన నోరు ఇదే కదా అని నాలుక కో[illegible]డట; ఆ తర్వాత మొండెం నుంచి [illegible]తలను వేరు చేసి, మూడు నాలుగు రోజులు దాన్ని పట్టుకుని తిరిగాడట. వీరప్పన్ చేతిలో ఇట్లా హతమైన వారి సంఖ్య నూట పాతిక పైమాటే. ఇందులో ఎస్పీ స్థాయి వారితో సహా చాలా మంది పోలీసులు వున్నారు. అతడంత రాక్షసుడు కావడం వల్లనే కన్నడ సినీ హీరో రాజ్‌కుమార్ కిడ్నాప్ సమయంలో రెండు ప్రభుత్వాలు గడగడ వణికి పోయి, అతడు అడిగిన డబ్బు ముట్టచెప్పి, సాగిలపడి మొక్కాయి.

ఇతరత్రా ఎంతో సమర్థులుగా పేరు పొందిన పోలీసు అధికారులు కూడా వీరప్పన్ వేటలో విఫలం కావడం రివాజుగా మారింది. అతడిని పట్టుకోవడం కోసమే రెండు రాష్ట్రాలు కలిసి పన్నెండేళ్ల క్రింత స్పెషల్ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేశాయి. ఒక దశలో బిఎస్ఎఫ్ దళాలు కూడా వచ్చి, ఏమీ చేయలేక వెనుదిరిగాయి. చిట్ట చివరకు అదే ఎస్‌టిఎఫ్ దళాలు, తమిళనాడు డిజిపి విజయకుమార్ నేతృత్వంలో, మాయోపాయంతో వీరప్పన్‌ను అడవి నుంచి బయటకు రప్పించి, తుపాకీ తూటాలతో ఒళ్లంతా తూట్లు పొడిచి చంపి పారేశాయి.

అయితే వీరప్పన్ సంపాదించిన పందలాది కోట్ల రూపాయల డబ్బు ఏమైంది; అతడు అన్నేళ్ల పాటు చట్టాన్ని తప్పించుక తిరగడానికి సహకరించిన రాజకీయ వాదులు, పోలీసులు, అటవీ అధికారులు ఎవరు వంటి ప్రశ్నలకు సమాధానం దొరకనే లేదు. ఇక ఎప్పటికీ దొరకపు కూడా. అందువల్లనే వీరప్పన్‌ను సజీవంగా పట్టుకుని వుంటే ఎంతో బాగుండేది అని వ్యాఖ్యానించాడు కేంద్ర హోంమంత్రి శివరాజ్ పాటిల్. వీరప్పన్ వంటి నేరగాళ్లను అడ్డం పెట్టుకుని రాజకీయం చేసిన వారిని, వ్యాపారం సడిపిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించవలసిన అవసరం చాలా వుంది. అది జరగకుంటే వీరప్పన్ వంటి వారు పుడుతూనే వుంటారు. ఏది ఏమైనా, ఒక్క నేరస్తుడిని పట్టుకోలేని అసమర్థులుగా అపవాదాల పాలౌతుండిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు ఇదొక గర్వించదగిన విజయం.

జిమ్మీర్‌రైము

22-10-1954

పేజీలు: 8 వెల : 0-2-0

వర్షాల వల్ల రాకపోకల ఆటంకం

22తేది ఉదయం వరకు వారం రోజులుగా 11.2 అంగుళాల (22 దుక్కులు) వర్షం కురిసింది. ఏర్లు, వాగులు విపరీతంగా పొంగి రాకపోకలు రెండు రోజులుగా బంద్ అయినవి. 21తేదీన సూళ్లూరుపేట - తడ మధ్య గూడ్సు ట్రైను పట్టాలు తప్పి పడి సాయంత్రానికి సరిచేయబడింది. గూడూరు - ఓడూరు మధ్య కూడా రైల్వే లైను గండ్లు పడి బండ్ల రాకపోకలు ఆగిపోయాయి. ఈ రోజు ఉ.9.15గం. నుండి రైలు బండ్లు యధాప్రకారంగా నడుస్తున్నవి. మనుబోలు వద్ద పంబలేరు బ్రిడ్జి కొట్టుక పోయింది. తడ - సూళ్లూరుపేట మధ్య రోడ్డు గండి పడింది. సైదాపురం - గూడూరు మధ్య, బాలాయపల్లె వద్ద వాగులు, నందవరం వద్ద బొగ్గేరు, కడప - చెన్నూరు వద్ద పెన్నానదీ, శింగపేట వద్ద, సింగరాయకొండ వద్ద వాగులూ పొంగి ప్రవహిస్తున్నందున, తిరుపతి, వెంకటగిరి, గూడూరు, మద్రాసు, ఉదయగిరి - సీతారాంపురం, అల్లూరు - కావలి, సింగరాయకొంత - ఒంగోలు బస్సుల రాకపోకలు ఆగిపోయినవి. హైవేస్ ఇంజనీరు ఆఫీసులో వుండే ఇసప తడికెలను పంపి వంతెనలు నిర్మించి వుంటే రాకపోకల యిబ్బందులు తగ్గి వుండేవి. హైవేస్ ఇంజనీరు గమనింతురు గాక.

50 శాతం రాయితీతో ఏళ్ల క్రితం

అన్ని కార్యాలయాల వారు నెల్లూరునే కోరుతున్నారు

మద్రాసులో వున్న ఆంధ్ర కార్యాలయాలను అచ్చటి నుంచి తరలించే పక్షంలో వాటిని నెల్లూరులో నెలకొల్పవలసిందిగా అన్ని ఆఫీసుల వారూ కోరుతున్నారట. రెవెన్యూ బోర్డును నెల్లూరుకు మార్చమని అడిగారట. అట్లనే అన్ని కార్యాలయాలు. కాని నెల్లూరుకు రెండు కార్యాలయాలు మాత్రం వస్తాయని, అవి రాష్ట్ర విద్యాశాఖాధికారి కార్యాలయం, లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు కార్యాలయంగా వుంటాయని తెలుస్తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం

అధ్యక్షులు, కూసం వర్ధారెడ్డి గారు - ఉపాధ్యక్షులు బిజవాడ గోపాలరెడ్డి, నలమోతు చెంచురామానాయుడు గారలు. ప్రధాన కార్యదర్శి వేమూరు లక్ష్మయ్యగారు; సంయుక్త కార్యదర్శులు బట్టేపాటి రామిరెడ్డి (తాటిపర్తి), తన్నీరు రమణయ్య (గూడూరు) గారలు - కార్యవర్గ సభ్యులు; ఎసి సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామిరెడ్డి, దండిమూడి దశరథరామయ్య, పాదిలేటి వెంకట స్వామిరెడ్డి, బొమ్మా శేషారెడ్డి, గంగవరపు తిరుపతినాయుడు, ఎం.ఆంతోని, ఎస్.జాఫర్‌సా, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, కోరాబత్తిన చిన్నయ్య, ఎస్.మహాదేవమ్మ, కాసు మాలెకొండారెడ్డి, టి.ఎస్. గణపతి, కనుపూరు రమణారెడ్డి.

కార్యవర్గ ప్రథమ సమావేశం 31.10.1954 సాయంత్రం 4 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగును.

ముఖతత్వ రహితంగా, అన్ని

తరువ 10పేజీలో

వెంకయ్య సేవలు మరువలేము

బిజెపి జాతీయ అధ్యక్షునిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు రాజీనామా చేయడం నెల్లూరీయులందరినీ బాధ పెట్టింది. ఏ జాతీయ పార్టీలోనైనా ఉత్తరాది వారు దక్షిణాది నాయకత్వాన్ని సహించలేరు. వెంకయ్యనాయుడు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా, బిజెపి అధ్యక్షునిగా తనకున్న పలుకుబడితో జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారు. ఈ పనులతో నెల్లూరు ప్రజల మనసాల్లో ఆయన కలకాలం నిలచి వుంటారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడైన నెల్లూరీయునిగా వెంకయ్య నాయుడు చరిత్ర సృష్టించారు.

నెల్లూరు వాస్తు రామచంద్ర

పన్నుకు వడ్డీ వేస్తే ఎలా?

గతంలో నెల్లూరు మునిసిపాలిటీ మూడు, నాలుగు రెట్లు పన్నులు పెంచినందు వల్ల ఇళ్లు, కొళాయి పన్నులు ప్రజలు కట్టడం ఆలస్యమైంది. ఇప్పుడు పన్నుకు నూటికి నెలకు రెండు రూపాయల వంతున వడ్డీలు కట్టమనడం భావ్యమా? నెలకు 40 రూపాయలు కొళాయి పన్ను వసూలు చేస్తున్నారు. అరగంట కూడా నీటి సరఫరా కావడం లేదు. సైడు కాల్వలు శుభ్రపర్చకుండా, వీధులు చిమ్మకుండా దోమలను పెంచి పోషిస్తూ పన్నుపై వడ్డీ వసూలు చేయడం ఘోరం. గతంలో నెలకు రెండు రూపాయల కొళాయి పన్ను వసూలు చేసి 24గంటలు నీటి సరఫరా చేసేవారు. ప్రజావసరాలు తీర్చను పాలకులు ఎంతో శ్రద్ధ చూపేవారు. ఇప్పుడది లేదు. నెల్లూరు మునిసిపాలిటీని, కార్పొరేషన్‌గా చేసిన ఈ సందర్భంలో అలవి గాకుండా వున్న ఇళ్ల పన్నుకు తోడుగా వున్న వడ్డీని రద్దు చేస్తే ప్రజోపయోగంగా వుంటుంది.

నెల్లూరు కవి రమణయ్య

పోస్టల్ శాఖకు పూర్వ వైభవం తెండి

ప్రజలతో దగ్గర సంబంధాలున్న ప్రభుత్వ శాఖల్లో పోస్టల్ శాఖ ఎంతో కీలకమైంది. ఉత్తర, ప్రత్యుత్తరాలు, ఉద్యోగ అన్వేషణ అప్లికేషన్లు, సేవింగ్స్, మనియార్డర్లు, ఇన్స్యూరెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు, వీటికి అవసరమైన స్టాంపుల విక్రయాలు, పాదుపు పథకాలన్నీ ఈ శాఖ నేతృత్వంలోనేజరిగేవి. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా

జనవాణి

కొత్తగా దూసుకొచ్చిన కొరియర్లు, సెల్ ఫోన్లు పోస్టల్ శాఖను చావుదెబ్బ కొట్టాయి. దీనికి తోడు పెరిగిన నివాస విస్తీర్ణం. బట్వాడాలు పెరుగుదల స్థాయిలో తపాలా ఆఫీసులు, ఉద్యోగులు, రన్నర్ల సంఖ్య పెరగలేదు. రిటైర్ అయ్యి దశాబ్దాలు దాటుతున్నా ఈ ఖాళీలను నింపడం లేదు. సబ్ పోస్టాఫీసుల్లో స్టాంపులు, కవర్లు, కార్డుల కొరత తీవ్రంగా వుంది. ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిపోయింది. ఏ ప్రాంతంలో చూసినా తపాలా పెట్టెలు తుప్పుపట్టి పోయి వున్నాయి. తంతి తపాలా శాఖ శత జయంతోత్సవ సంవత్సరంలోనైనా ఈ శాఖకు పూర్వ వైభవం తెచ్చేలా అధికారులు ప్రయత్నించాల్సి వుంది.

నెల్లూరు బి.పట్టాభిరామయ్య

రైతులపై లాఠీలు ఎత్తడం మానండి

ఎవరు ఎన్ని అనుకొన్నా దేశానికి రైతులు వెన్నెముక వంటి వారు. గత కొన్నేళ్లుగా వరుస కరవు కాటకాలతో ఆంధ్రప్రదేశ్ రైతులు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఆత్మాభిమానంతో కొందరు రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. మరికొందరు పురుగు మందులు, విత్తనాలు, సాగునీటి సక్రమ సరఫరా కోసం ఆందోళనకు దిగినప్పుడు పోలీసులు వారిని లాఠీలతో దారుణంగా హింసిస్తున్నారు. ఇటీవల ఒంగోలులో రైతుల సత్యాగ్రహ సందర్భంగా లాఠీ ఛార్జ్‌లో గాయపడి ఆస్పత్రిలో చేరిన రైతుల చేతులకు బేడీలు వేసి, బెడ్‌కు కట్టి వేయడం అమానుషం, ఘోరాతి ఘోరం. ఈ వ్యవహారంపై హోంమంత్రి తక్షణం విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేసి, భవిష్యత్తులో ఇటువంటి సంఘ

తరువ 10పేజీలో

ఇప్పుడు టాటా ఇండికామ్ ట్రూ-పెయిడ్ హ్యాండ్ సెట్



రూ.1600/-లకే 1సం॥ వారంటీతో

విజయదశమి సందర్భంగా
✓ రూ. 5000/- టాక్‌టైమ్ ఫ్రీ
✓ రూ. 2000/- SMS ఫ్రీ

ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే

Motorola C 131

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు. Ph: 2304781

BALAJI PLAZA
Opp: సర్దార్ థియేటర్, నెల్లూరు.
Ph: 2339999

నెల్లూరు సంగతులు

సాగునీరు ఇస్తున్నాం

జిల్లాలో ఖరీఫ్ క్రింద 2లక్షల 75వేల ఎకరాలకు సోమశిల నుంచి సాగునీరు అందించాలని సాగునీటి సలహా బోర్డు తీర్మానించింది. చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ నేతృత్వంలో 20తేది గోల్డన్ జూబ్లీ హాల్‌లో జరిగిన సమావేశంలో తొలి విడతగా నారుమళ్లు వేసుకోను 6.2 టిఎంసిల నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ

మంత్రి వెల్లడి

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవసరమైన చోట్ల చెరువులు, కాలువలు మరమ్మత్తులు చేసేందుకు జిల్లాలో మిగిలి వున్న భూమి డి సెంట్రలైజేషన్‌కు నాలుగు కోట్ల రూపాయల నిధులను ఉపయోగించుకొనేందుకు ప్రభుత్వ అనుమతికై ప్రతిపాదనలు పంపేందుకు బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు. పెన్నాడెల్టా ఆధునీకరణ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు

తొరువ 11వ పేజీలో



నెల్లూరు నగరంలోని కాకర్ల వారి వీధిలో వేకువన పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

కార్డులున్నా బియ్యం లేవు

అసెంబ్లీ ఎన్నికల ముందు కోటి వరాల్లో భాగంగా ఇచ్చిన రేషన్ కార్డులకు నిత్యావసర వస్తువులివ్వడం ఇంత వరకు ఇవ్వక పోవడంతో ఈ కార్డుదారులు లబోదిబోమంటున్నారు. కార్డుదారులకు కేటాయించిన షాపుల్లో కొత్త వారికి రేషన్ కేటాయించలేదని డీలర్లు సరుకులివ్వడానికి నిరాకరిస్తున్నారు. నగరంలోని 108 రేషన్‌షాపుల పరిధిలో ఇప్పటికి

నగరంలో చిత్రం

37వేల తెల్లరేషన్ కార్డులున్నాయి. బోగస్ కార్డులను పాక్షికంగా చూపి ఇప్పటికే కోటా తగ్గించి యూనిట్‌కు నాలుగు కిలోలు ఇవ్వాల్సి వుండగా 3.5 కిలోలిస్తున్నారు. దీంతో డీలర్లు తెల్లరేషన్ కార్డుదారులకు 14కిలోల బియ్యమే ఇస్తున్నారు. డీలర్లకు కార్డుల కేటాయింపు కూడా సక్రమంగా లేదు. ఒక్కొక్క షాపుకు 700, 400, 300 లెక్కన కార్డులు కేటా

తొరువ 11వ పేజీలో

పెట్రోల్ కల్తీ ఆపలేరా?

నెల్లూరు నగరంలోని పెట్రోల్ బంకుల్లో ఈ మధ్య కల్తీ మరీ ఎక్కువయ్యింది. కల్తీ మూలంగా పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిత్యం వేలాది రూపాయలు లాభా లార్జిస్తున్నారు. ప్రజలు మాత్రం తమ కార్లు, స్కూటర్లు తరచూ రిపేర్ల కొచ్చి ఆర్థికంగా నష్టపోతున్నారు. నగరంలో 15పెట్రోల్ బంకులున్నాయి. సెంటర్‌ను బట్టి బంకులో ఐదువేల నుంచి 10వేల లీటర్ల వరకు పెట్రోల్ అమ్ముడు పోతోంది. అమ్ముడు పోయే పెట్రోల్‌లో ముప్పాతిక భాగం కిరోసిన్ కలిపేస్తున్నారు. ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర 40.67 పైసలు. కిరోసిన్

తొరువ 11వ పేజీలో

తారాపథంలో స్థలాల రేట్లు

నెల్లూరు పట్టణానికి నగరంగా గుర్తింపు లభించడంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని స్థలాల రేట్లు విపరీతంగా పెరిగి పోయాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తూ స్థలాల రేట్లు పెంచుకొంటూ పోతున్నారు. పొదలకూరు రోడ్డులోని డైకస్ రోడ్డు సెంటర్ దాటాక గతంలో 33 1/3అంకణాల ప్లాటు లక్ష రూపాయలకు లోపు దొరికేది. ఇప్పుడు ఏకంగా మూడు లక్షలు చెబుతున్నారు. కొత్తూరుకు సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదనలు అడిగిందే తడవుగా కొత్తూరు, దొంతాలి ప్రాంతాల్లోని పొలాలను ప్లాట్లుగా చేసే వ్యాపారం మొదలయ్యింది. అయ్యప్పగుడి, వేదాయపాళెం ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు ఒక్కసారిగా రేట్లు పెరిగి పోయాయి. కృష్ణపట్నం ఓడరేవు, లెదర్‌పార్కు పేరు చెబుతూ ముత్తుకూరురోడ్డులో గత

కార్పొరేషన్ కావడమే కారణం


పదేళ్లుగా ఒక ఇల్లు కట్టని రియల్ ఎస్టేట్ వెంచర్లలో రేట్లు విపరీతంగా పెంచేశారు. కార్పొరేషన్‌లో కలుస్తున్నాయని నవలాకుల తోట, చింతారెడ్డిపాళెం, కొండాయపాళెం, కనుపర్తిపాడు, కొత్తూరు, బుజబుజనెల్లూరు, కొత్తూరు, వడ్డిపాళెం, చెముడుగుంట పంచాయతీల్లోని స్థలాల రేట్లు విపరీతంగా పెంచేశారు. గతంలో అంకణం 500 రూపాయలకు ఇక్కడ దొరికే స్థలం ఒక్కసారిగా 3వేల నుంచి ఐదువేల రూపాయల వరకు పలుకుతుంది. రియల్ ఎస్టేట్ యజమానులు పది ఎకరాలు ప్లాట్లుగా వేస్తే ఎకరం భూమి నగర పాలక సంస్థకు వదలాలి. 40 అడుగుల రోడ్లు, డ్రైనేజి కాల్వలు, విద్యుత్ సౌకర్యాలు వంటివి సమకూర్చాలి. గతంలో ఎన్నో రియల్ ఎస్టేట్ సంస్థలు భూములమ్మినా ఒక్కదానికి మినహా మిగతా వేటికీ డిటిపి అప్రూవల్ లేదు. నెల్లూరు మినీ బైపాస్‌లో

తొరువ 11వ పేజీలో

శివార్లను మరిచారా?

నెల్లూరు నగరంలోని కొన్ని శివారు ప్రాంతాలు పల్లెలను తలపిస్తున్నాయి. ఇప్పటి వరకు రకరకాల ప్రభుత్వ నిధులు మంజూరైన ఈ ప్రాంతాల్లో అభివృద్ధి జాడలే లేవు. గాంధీనగర్, రామచంద్రారెడ్డినగర్, ఆటోనగర్, వెంకటరెడ్డినగర్, సింహపురిసెంటర్, ఎన్‌సిసి కాలనీ, సంజీవ్‌గాంధీ నగర్, రామకోటయ్యనగర్, జనార్దనరెడ్డికాలనీ, ఎన్టీఆర్‌నగర్, జాకీర్ హుస్సేన్‌నగర్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తాగునీటి దగ్గర నుంచి డ్రైన్లు, రహదారులు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కూలీ, నాలీ చేసుకొనే వారు

తొరువ 11వ పేజీలో



ప్రథమ వర్ధంతి

శ్రీ పాపకన్ను జయచంద్రశేఖర్‌రెడ్డి గారు

మమ్ములను విడిచి 23-10-2004తేదికి ఏడాది గడిచిపోయినా, మీ జ్ఞాపకాలు మా హృదయాలలో పదిలం. మీ కార్యదీక్ష, ప్రేమాభిమానాలు, ఆదరణ, ఆప్యాయతలు మాకు సదా చిరస్మరణీయం. మీ ఆత్మశాంతికై మరియు మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యంను ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ॥శ్రీ పాపకన్ను జయచంద్రశేఖర్‌రెడ్డి గారు

పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ మరియు కెఎంసి డైరెక్టర్

సిహెచ్.రామమోహన్‌రెడ్డి, B.Tech., - సౌజన్యాదేవి

ఇంజనీర్ & స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్,

నెం.505-బి, సాహితి ఎస్టేట్స్

సరస్వతి నగర్, నెల్లూరు - 3. ఫోన్: 2322495

Ads: 98482 96195

జిల్లా వార్తలు

కాలేజీలో లంచాల జలగ

కళాశాల ప్రిన్సిపాల్ అదనపు బాధ్యతల ముసుగులో అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడి విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తికే మళ్లీ అవే ఎఫ్ఎసి బాధ్యతలు అప్పజెప్పడం ఉన్నతాధికారుల అవినీతిని బహిర్గతం చేస్తుంది. 1998లో కుల్లూరు కళాశాల ప్రిన్సిపాల్ కుర్చీ ఖాళీ కావడంతో సీనియారిటీ దృష్ట్యా కళాశాల తెలుగు లెక్చరర్ వెంకట

పట్టించుకోని అధికారులు

సుబ్బయ్యకు అదృష్టం వరించింది. తనకు దక్కిన ఎఫ్ఎసి బాధ్యతల ముసుగులో ఆ తెలుగు లెక్చరర్ కళాశాలలో తన అవినీతి ఖాతాను తెరిచాడు. కళాశాలలో పనిచేసే అటెండరు దస్తగిరి అనారోగ్య కారణంగా మూడేళ్ల పాటు విధులకు గైర్హాజరు కాగా అతని స్థానంలో పెంచలయ్య అనే వ్యక్తిని

తొరవ 8వ పేజీలో



నెల్లూరు గోల్డన్ జూబ్లీ హాల్‌లో జరిగిన సాగునీటి సలహాబోర్డు సమావేశంలో మాట్లాడుతున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ. వేదికపై జి.వ.ఛేర్మన్ చెంచలబాబు, కలెక్టర్ రాజశేఖర్, ఇరిగేషన్ ఎస్ఇ త్రిపురేశ్వరరావు వున్నారు.

నకిలీ హూ"జా"రులు

బినామీ, నకిలీ అనేది సమాజంలో సర్వ సాధారణ మయ్యింది. ఇది కొంత వరకు అయితే పరవాలేదు. కానీ వాటి తీవ్రత, పవిత్ర పుణ్యక్షేత్రాల వరకు పాకిందంటే బినామీ, నకిలీ వ్యవస్థల వికృత రూపం అర్థం చేసుకోవచ్చు. జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానంలో అమ్మవారి సేవకు గాను 5 మంది పూజారుల వంతుల వారీగా పనిచేస్తున్నారు.

జొన్నవాడలో చిత్రం

వీరికి గతంలో జీతాలు లేకపోవడంతో ఈ ఐదు మందికి కలిపి 70 ఎకరాల మాగాణి పొలాన్ని ప్రభుత్వం సాగు చేసుకొని తద్వారా జీవన భృతి కల్పించింది. దీంతో ఒక్కసారిగా పూజారుల జీవన విధానం మారిపోయింది. వీరు ప్రభుత్వం యిచ్చిన పొలాలను సాగు చేసుకొంటూ అమ్మవారి సేవకు

తొరవ 11వ పేజీలో

ఈ బడి బండెల దొడ్డి

శిథిలమైన భవనానికి తోడు ప్రారంభానికి నోచుకోని నూతన పాఠశాల భవనం కారణంగా చిన్నారి విద్యార్థుల భవిష్యత్ మహిళా మండలి భవనంలో కొట్టుమిట్టాడుతోంది. సంగం బస్టాండు సెంటర్‌లోని నార్తు ప్రాథమిక పాఠశాలలో 157మంది విద్యార్థులు 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నారు. ఇటీవల వర్షాలకు పాఠశాల భవనం గదులన్నీ ఉరుస్తూ పైకప్పు పెచ్చులు

తొరవ 8వ పేజీలో

కోరలు చాస్తున్న ఎయిడ్స్ పిశాచి

కలువాయి మండలంలో ఎయిడ్స్ రక్కసి కరాళ నృత్యం చేస్తుంది. దీని కోరల్లో చిక్కుకొని పలు కుటుంబాలు బూడిద పాలయ్యాయి. మండలంలోని చాలామంది ప్రజలు కూలి పనుల కోసం నెలల తరబడి దూరప్రాంతాలకు వెళ్తుంటారు. వస్తూ, వస్తూ వారు ఎయిడ్స్ రోగాన్ని అంటించుకొని వస్తున్నారు. మొదట్లో కలువాయి, తెలుగురాయపురం, బ్రాహ్మణపల్లి, బద్వేలు, ఎర్రబల్లి, ఉయ్యాపల్లి, వెంకటరెడ్డిపల్లి గ్రామాలకే పరిమితమైన ఎయిడ్స్ రోగుల సంఖ్య ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాలకు పాకింది. వివాహానంతరం భర్తకు ఎయిడ్స్

కలువాయిలో భయం భయం

వుందని తెలిసి భయంతో అతనికి దూరమై తల్లిదండ్రుల చెంతకు చేరిన దయనీయ స్థితిలో కొందరు, రాత్రికి రాత్రే ఊరొదిలి పారిపోయే వారు ఇంకొందరున్నారు. ఆత్మహత్యలకు పాల్పడి తనువు చాలిస్తున్న వారు మరికొందరున్నారు. కొందరు తమకు ఎయిడ్స్ వున్న విషయాన్ని గోప్యంగా వుంచి తమ బలహీనమైన కోర్కెల కోసం పలువురితో అక్రమ సంబంధాలకు దిగుతూ ఎయిడ్స్‌ను పెంచి పోషిస్తున్నారు. దీర్ఘకాలిక జ్వరాలతో బాధ పడుతూ కలువాయిలోని ప్రైవేటు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ చివరకు నెల్లూరులో వైద్య పరీక్షలు

తొరవ 7వ పేజీలో

బుచ్చిదేశంకు దిక్కెవరు?

బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీకి నాయకుడు కరువైనాడు. నిన్న మొన్నటి దాకా మండలంలో దేదీప్యమానంగా వెలిగిన దేశం ప్రభ నేడు చుక్కాని లేని నావలా తయారైంది. మామూలుగా బుచ్చిరెడ్డిపాళెం అంటే కాంగ్రెస్‌కు కంచుకోట. అలాంటి కంచుకోటను జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు యర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి బ్రద్దలు కొట్టి తొమ్మిది సంవత్సరాలు దేశం ప్రభని

తొరవ 8వ పేజీలో

హార్థిక సుస్వాగత శుభాకాంక్షలు



Dr. A.Satish Chandra Reddy
M.S., (ENT)

అధునాతన పరికరాల ద్వారా చికిత్స

- ముక్కు జబ్బుల రోగ నిర్ధారణకు Storz (జర్మనీ) systemతో పరీక్షలు. XOMED MICRO DEBRIDER (USA) ద్వారా తగిన శస్త్ర చికిత్సలు.
- వినికిడి లోపము, చెవిలో చీము (చెవిలో హోరు, తలతిరుగుట) మొ॥ జబ్బులకు రోగనిర్ధారణ. MICRO EAR సర్జరీతో ఉపశమనం.
- స్వరపేటిక - అన్నవాహిక ఊపిరితిత్తుల వ్యాధులకు Direct Laryngoscopy - Oesophagoscopy - Bronchoscopy.
- గొంతులో, ఊపిరితిత్తులలో ఇరుక్కున్న కాయిన్స్, ఎముకలు, గుండు సూదులు మొ॥ Foreign Bodiesను శాస్త్రీయ నిపుణతతో వెలికి తీసే అనుభవం - Safe Anaesthesia, పల్స్‌ఆక్సీమీటర్ మానిటరింగ్ పరికరాలు.
- పురిటి పిల్లల జబ్బులకు ఇంక్యుబేటర్, ఫోటో థెరపి, నెబ్యులైజర్, ఊపిరితిత్తులలో చేరిన నెమ్ము తీసేందుకు బ్రాంకోస్కోపి.
- చిన్న పిల్లల, Adolescent జబ్బులకు రోగ నిర్ధారణ.

అనుభవంతో కూడిన సమిష్టి వైద్యం

గత 29 సం॥రాలుగా నిర్దిష్టమైన రోగ నిర్ధారణ - ఆధునిక చికిత్సలందిస్తున్న

శ్రీ రామచంద్రా నర్సింగ్ హోమ్ నెల్లూరు నందు

యం.యస్.లో యూనివర్సిటీ (చెన్నై) ప్రథమ ర్యాంకు సాధించి

చెన్నైలోని ప్రముఖ డాక్టర్ల శిక్షణలో నిష్ణాతుడైన

డా॥ అన్నదేవుల సతీష్ చంద్రారెడ్డి, M.S., (ENT)

(చెవి - ముక్కు - గొంతు స్పెషలిస్టు)

తన మాతృసంస్థ ద్వారా నెల్లూరు ప్రజలకు

సేవలందించబోవు శుభసందర్భంగా మా హార్థిక శుభాశీస్సులు

డా॥ A.హరిశ్చంద్రారెడ్డి
M.S., (ENT)
(చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్ట్)

డా॥ A.ఆదిలక్ష్మి
M.D., D.ch.,
(చిన్న పిల్లల స్పెషలిస్ట్)

శ్రీ రామచంద్రా నర్సింగ్ హోమ్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా, సండేమార్కెట్ దగ్గర, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్: 2324801, 2326727

హార్థికాభినందనలతో: **విజ్జి ఫార్మా**, పాగతోట, నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 21తేది పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్పీ శివధర్‌రెడ్డి నేతృత్వంలో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. పోలీస్ కార్యాలయం వద్ద అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. మదర్‌థెరిస్సా అనాథాశ్రమంలోని వందమంది వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. పోలీసు బాలుర హాస్టల్‌లోని విద్యార్థులకు దుస్తులు, పండ్లు ఎస్పీనే స్వయంగా పంచారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో పలువురు పోలీసులు రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా చేస్తున్న ఖర్చును పోలీసులు, జనం మీద పడి దండకుండా తమ జీతాల నుంచి ఖర్చు పెడితే ఈ కార్యక్రమాలన్నింటికి సార్థకత వుండేది.

విజయమహల్ గేటు వద్ద ట్రాఫిక్ గందరగోళం

నగరంలోని ట్రాఫిక్ నడకపై ఇటీవల చేసిన మార్పు చేర్పుల భారం విజయమహల్ గేటు సెంటర్‌పై పడింది. ఎస్పీ శివధర్‌రెడ్డి ఆటోలు బృందావనం, విజయమహల్‌గేటు, మూడువాళ్ల సెంటర్, ముత్తుకూరు రోడ్డు, మద్రాసు బస్టాండు మీదుగా సాగాలన్నారు. దీనివల్ల విజయమహల్ గేటు సెంటర్‌ను ఆరు వైపులుగా నడిచే ట్రాఫిక్ చుట్టుముట్టుతుండడంతో ప్రతినిత్యం గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ సెంటర్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయను ఎస్పీ ఏదో ఒక నిర్ణయం తీసుకోక పోతే ఆయన చేపట్టిన సంస్కరణలకు ఫలితం దక్కదు.

హృద్రోగ చిన్నారులకు కలెక్టర్ చేయూత

జిల్లాలో గుండె జబ్బులతో బాధపడే చిన్నారుల గుర్తింపు, చికిత్స కోసం కలెక్టర్ రాజశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. దీనిలో భాగంగానే జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు మూడు రోజుల జీతం, కోటి 50 లక్షలు ఈ కార్యానికి విరాళంగా ఇచ్చేలా ఒప్పించారు. జిల్లాలో వేయి మందికి పైగా పిల్లలు హృద్రోగాలతో బాధ పడుతున్నారని ప్రాథమిక అంచనా వేశారు. వీరందరికి వివిధ ప్రాంతాలలో వున్న జిల్లా వాసులను, స్థానికంగా వుండే దాతల సహకారంతో శస్త్ర చికిత్సలు చేయించాలన్న సంకల్పం కలెక్టర్‌లో వుంది. ఈ బృహత్తర కార్యక్రమానికి దాతల సహకారం కోరుతూ జిల్లా కలెక్టర్ (చైల్డ్‌హార్ట్ డిసీజస్), నెల్లూరు లేదా చైల్డ్ హార్ట్ డిసీజస్ సెల్, కలెక్టరేట్, నెల్లూరుకు విరాళాలు పంపమంటున్నారు. ప్రత్యక్షంగా నగదు రూపంలో చెల్లించదలచిన వారు బారకాసులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కలెక్టర్ పేరిట వున్న అకౌంట్ నెం.52000 లోనూ జమ చేయవచ్చంటున్నారు.

చిన్న పిల్లలు దైవ స్వరూపులు కాబట్టి ఆ పసిమొగ్గలు వసి వాడకుండా కలెక్టర్ చేపట్టిన ఈ కార్యానికి అందరూ చేయూతనిస్తే బాగుంటుంది.

జ్యోతిష్య విజ్ఞాన పీఠం ద్వితీయ వార్షికోత్సవం

సింహపురి జ్యోతిష్య విజ్ఞాన పీఠం ద్వితీయ వార్షికోత్సవం 24తేది సాయంత్రం టౌన్‌హాల్‌లో జరుగుతుంది. ప్రముఖ పండితులు మాచవోలు రాజశేఖరశాస్త్రి, అమృతవాక్కుల శేషకుమార్, అన్నలూరు రామమూర్తి, దేవరాయపల్లె వీరబ్రహ్మాచార్యులు, చక్కిరాల శ్రీనివాసులు, స్వయంపాకుల శ్రీనివాసులు ఈ సందర్భంగా జరిగే జ్యోతిష్య సదస్సులో పాల్గొంటారు. జ్యోతిష్యంపై ఆసక్తి వుండే వారిని ఈ సదస్సుకు రమ్మంటున్నారు విజ్ఞానపీఠం కార్యదర్శి సురభి రాజశేఖర్.

షిర్డి సాయిబాబా మహా సమాధి ఉత్సవం

నెల్లూరు గాంధీనగర్‌లోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో విజయదశమి మహా సమాధి ఉత్సవాలు 23 నుంచి 26తేది వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సహస్రనామ పూజలు నిర్వహిస్తారు. 24, 25తేదీల్లో శ్రీసాయిబాబా సచ్చరిత్ర పారాయణం; 26తేది మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని సాయిబాబా మందిర ఛైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి చెబుతూ; బాబా భక్తులను ఈ కార్యక్రమాల్లో పాల్గొనమంటున్నారు.

త్రిసూత్ర పథకం

మొదటి పేజీ కొరవ

సమస్య నివారణకు తన తండ్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 1989లో ప్రారంభించిన త్రిసూత్ర పథకం ఒక్కటే మార్గం అని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు శశిధర్‌రెడ్డి గారు. మారుమూల గ్రామాల అభివృద్ధి, రాజకీయ కార్యకలాపాలకు స్వేచ్ఛ, చట్ట విరుద్ధ కార్యక్రమాల నియంత్రణ అనేవి ఈ త్రిసూత్రాలు.

పేదరికం, వెనుకబాటుతనం, పౌర సౌకర్యాల పరంగా అభివృద్ధిలేమి వంటి కారణాల వల్లనే ప్రజలు నక్సల్స్‌కు ఆకర్షితులౌతున్నారన్నది శశిధర్‌రెడ్డి అభిప్రాయం. నగరాలు, పట్టణాలలో కూడా పేదరికం వున్నప్పటికీ తమ సమస్యలు చెప్పుకోవడానికి ఈ ప్రాంతీయులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందుబాటులో వుంటారు. కానీ మారుమూల గ్రామాల ప్రజలకు ఆ అవకాశం లేదు. వారిని ఎవరూ పట్టించుకోరు; ఎవరూ అక్కడకు వెళ్లరు. సరైన రోడ్లు, కమ్యూనికేషన్ సదుపాయాలు, కనీస పౌర సౌకర్యాలు లేకపోవడమే అందుకు కారణం. తమ వద్దకు ఎవరూ రారు కాబట్టి; వచ్చే నక్సల్స్‌తోనే ఆ పేదలు స్నేహం చేస్తున్నారు. ఈ ప్రాంతాలకు రోడ్లు నిర్మించి; ఆస్పత్రులు, పాఠశాలలు నెలకొల్పి; ఆధునిక కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించి; బస్సుల వంటి రవాణా వసతులు ఏర్పరిస్తే, అక్కడి ప్రజలూ ప్రభుత్వంతో, ప్రజా ప్రతినిధులతో మమేకత పెంచుకునే వీలు కలుగుతుంది. దీని వల్ల నక్సల్స్ వంటి తీవ్రవాద సంస్థల అవసరం వారికి తగ్గుతుంది - అన్నది శశిధర్‌రెడ్డి విశ్లేషణ. వేల కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణం తలపెట్టిన దేవాదుల ప్రాజెక్టు స్థలానికి వెళ్లడానికి ఈనాటికీ రోడ్డు లేదు; అటు వంటి గ్రామాలు తెలంగాణా, రాయలసీమ అడవులలో; విశాఖ ఏజెన్సీ ప్రాంతాలలో లెక్కలేనన్ని వున్నాయి. నక్సల్స్‌కు ఆశ్రయం లభిస్తుండేది ఈ గ్రామాలలోనే. ఆ పల్లెటూళ్లను ప్రధాన జనజీవన స్రవంతితో అనుసంధానం చేస్తే చాలు - సగం సమస్య తొలగి పోతుంది అంటున్నారాయన.

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక; చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నం జరగకుండా ఎన్ని చర్చలు జరిపినా వృథా అన్నది ఆయన అభిప్రాయం. నక్సల్స్‌కు స్వేచ్ఛ కల్పించడం ఎంత అవసరమో, వారు ఆ అవకాశం తీసుకుని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా జాగ్రత్త పడడం కూడా అంతే అవసరం; శాంతి భద్రతల సమస్యగా భావించి, కేవలం హింసతో నక్సల్స్‌ను అణచాలనుకోవడం భ్రమ. నక్సల్స్ హింస, అందుకు ప్రతిగా రాజ్య హింస కూడా నేరం క్రిందనే లెక్క. రెండూ తప్పుడు దారులే అన్నారు శశిధర్‌రెడ్డి.

నక్సల్స్ ప్రభావానికి కారణమైన భూమి సమస్యపై కూడా దృష్టి పెట్టవలసి వుందని; భూమి పంపకం చేసినంత మాత్రాన ఈ సమస్య తీరిపోదని; కొన్ని సందర్భాలలో భూమి వుండడం వల్లనే సన్న జనానికి సమస్యలు ఉత్పన్నం అవుతున్న మాట మర్చిపోకూడదని; భూమి పంపకం అని కాక ఈ మారుమూల ప్రాంతాలలో పని చేయగలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడం అనే కోణంలో కృషి జరిపితే కొంతలో కొంత మంచి ఫలితాలు వస్తాయని శశిధర్‌రెడ్డి అభిప్రాయ పడుతున్నారు.

అసలు సంగతి


మొదటి పేజీ కొరవ

తోనే వస్తున్నాము" అని ఒకటికి పది మార్లు చెప్పారు వారు. అందువల్ల తుపాకులు వదల లేదని వారిని నిందించి, నిట్టూర్చి లాభం లేదు. తప్పంతా ప్రభుత్వానిదే. తమకేమి కావాలో, ఎట్లా మాట్లాడాలో, ఏమి మాట్లాడాలో ఆలోచన, అవగాహన లేకుండా రంగంలోకి దిగి, భ్రష్టు పట్టింది.

ప్రభుత్వ పక్షంలోని ఈ బలహీనతను బాగా గుర్తించబట్టే నక్సలైట్లు తమకు నచ్చిన అంశాలపై మాత్రం ఒత్తిడి తెచ్చి, ఎక్కువ మాట్లాడి, ఆయా అంశాలకు విపరీతమైన ప్రచారం కల్పించగలిగారు. రామోజీ ఫిల్మ్ సిటీ వంటి సంస్థలకు హైదరాబాద్ నగరంలో వున్న భూములను ప్రస్తావించి చాలా తెలివిగా జనం దృష్టిని ఆకర్షించారు వీరు. జనం నుంచి అర్జీలు తీసుకోవడం కూడా మంచి ఎత్తుగడ క్రిందే లెక్క. మీ ప్రభుత్వం మీద మీకు ఓట్లు వేసిన ప్రజలకే నమ్మకం లేదు అని చాటి చెప్పడానికి ఈ అర్జీల ప్రహసనం బాగా వుపకరించింది వీరికి.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

(అక్టోబర్ - 21)



త్యాగాలకు ప్రతి రూపాలు మీరు
జాతి గుండెల్లో అమరులయ్యారు
మా కోసం మీరు చేశారు రక్తతర్పణం
మీ త్యాగానికి ఇదే మా అశ్రుతర్పణం

శ్రీ బి.శివధర్‌రెడ్డి, ఐ.పి.ఎస్. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్	శ్రీ ఎన్.సాంబశివరావు, డిఎస్‌పి., ఆత్మకూరు
శ్రీ వై.బాల శౌరి, సిఐ, ఆత్మకూరు	శ్రీ ఎం.వి.కృష్ణారావు, సిఐ, పొదలకూరు

శ్రీ ఓ.దుర్గాప్రసాద్, ఎస్ఐ, ఆత్మకూరు	శ్రీ కె.వేమారెడ్డి, ఎస్ఐ, కలువాయి	శ్రీ టి.విజయ కృష్ణ, ఎస్ఐ, మర్రిపాడు	శ్రీ ఎస్.కె.మహబూబ్, ఎస్ఐ, అనంతసాగరం
శ్రీ ఎస్.రమణయ్య, ఎస్ఐ, సోమశిల	శ్రీ బి.స్వరాజ్యరావు, ఎస్ఐ, ఎ.ఎస్.పేట	శ్రీ కృష్ణ కుమార్, ఎస్ఐ, పొదలకూరు	శ్రీ రామారావు, ఎస్ఐ, చేజర్ల

...ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ మరియు సిబ్బంది

హీరోనా? జీరోనా?

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు రామకృష్ణ. అందువల్లనే వారు జానారెడ్డికి మానవత్వం కల్గిన మంత్రి అని కితాబు ఇచ్చారు.

అయితే ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా మాత్రం ఆ అభినందనలు అందటం లేదు జానారెడ్డి గారికి. తుపాకీ అంశాన్ని ప్రక్కన పెట్టి చర్చలు జరపటం అనే ప్రతిపాదన వల్ల నష్ట పోయింది ప్రభుత్వ ప్రతిష్ట అనే అభిప్రాయం ఒకటి వుంది. ఈ అంశం మీద ప్రతిష్టంభనతో చర్చలే ఆగిపోయే పరిస్థితి ఏర్పడటంతో జానారెడ్డి గారు చాలా తెలివిగా దీన్ని ప్రక్కన పెట్టించారు. దాని వల్ల నక్సల్స్ ఇబ్బందులలో పడ్డారు అన్నది ఆయన భావన. కానీ రాజశేఖరరెడ్డితో సహా ప్రభుత్వ భాగస్వాములందరూ అట్లా భావించటం లేదు. తుపాకులు వదలము అని తేల్చి చెప్పిన వారితో చర్చలు జరపటం వల్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపినట్లైందని వీరు బాధ పడుతున్నారు. మరొక ప్రక్క సరైన అజెండా లేకుండా చర్చలకు వెళ్లడం; ప్రభుత్వ ప్రతినిధులకు మాట్లాడే అవకాశాలు కల్పించలేక పోవడం; పురుషోత్తమ రావు వంటి ఒకరిద్దరు నక్సల్స్‌తో ముఖాముఖి గట్టిగా మాట్లాడ బోతే నివారించడం వంటి వాటి వల్ల నక్సల్స్‌కు ప్రభుత్వం లొంగిపోయింది అనే ప్రచారానికి ఆస్కారం కల్గిందని; దీనికి బాధ్యత జానారెడ్డిదేనని ఒక వాదన విన్పిస్తున్నది.

పోలీసులు మాత్రం తమ హోం మంత్రి మీద చాలా గుర్రుగా వున్నారు. నక్సల్స్‌కు నగరంలో ఎక్కడ బస కల్పించాలి అనే అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు పోలీసు అధికారులు ఊరికి దూరంగా వుండే చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ ప్రాంగణాన్ని సూచించారు. అక్కడ నూరు మంది వరకు బస చేయడానికి వసతి వుంది. సాధారణ నగర జీవితానికి దూరంగా వుండే ప్రాంగణం అది. వారిని అక్కడ పెట్టి వుంటే - మామూలు వ్యక్తులు అర్జీలు చేత పట్టుకుని నక్సల్స్‌ను కలవడానికి వెళ్లి వుండే వారు కారు. కానీ హోం మంత్రి పట్టుబట్టి, వారిని మంజీరా అతిథి గృహంలో ప్రభుత్వ అతిథులుగా మకాం పెట్టించారని; మంజీరా నగరం నడి బొడ్డున వుండే భవనం కాబట్టి, మామూలు వ్యక్తులు కూడా లోపలకు వచ్చి, నక్సల్స్‌ను కలిసి పెద్ద షో సృష్టించారని; దీనివల్ల నక్సల్స్‌కు ఎక్కడలేని ప్రచారం వచ్చిందని పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. హోంమంత్రి అతి ఉత్సాహం వల్ల నక్సల్స్ లాభ పడ్డారన్నది వారి కోపానికి కారణం.

ఎయిడ్స్ పిశాచి

5వ పేజీ తరువాయి

చేయించుకొని తమకు ఎయిడ్స్ వుందని తెలిసి హడలి పోతున్న రోగుల సంఖ్య నానాటికీ పెరిగి పోతోంది. ఇప్పటికైనా జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు అధికారులు మేల్కొని కలువాయి మండలంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న ఎయిడ్స్ రోగుల సంఖ్యను గుర్తించి, కొత్త వారిని దీని కోరల్లో చిక్కుకోకుండా విస్తృత చర్యలు చేపట్టాల్సి వుంది.

సణుగుడు

2వ పేజీ తరువాయి

మ్యం కుతకుత వుడికే అగ్ని పర్వతం వలె వుందని వ్యాఖ్యానించాడు రామకృష్ణ. కొంచం శ్రమపడితే దాన్ని బ్రద్దలు చేయ వచ్చు అన్న ఆశ ఆయనలో బలంగా కల్గిందేమో అన్పించింది ఆ మాటల తీరు చూస్తే. ఆ ఉద్దేశంతోనే కాబోలు ఒకటికి పదిసార్లు ఈ జనాన్ని ప్రస్తావించి, ప్రభుత్వాన్ని ఎత్తి పొడిచాడు పలు మార్లు ఆయన. ఇన్ని సమస్యలు పెట్టుకుని, ఇందరు అసంతృప్త జీవులను పెట్టుకుని మీరు మమ్మల్ని ఏంటి జన జీవన స్రవంతిలోకి రావాలని పిలుపు ఇచ్చేది; మీరే జన జీవన స్రవంతిలోకి రావలసి వుందని అర్థం చేసుకోండి అని కూడా వ్యాఖ్యానించాడు. ప్రభుత్వానికి తల కొట్టేసినంత మాట అది.

అయితే ఆ అభిప్రాయం అంత సరైంది కాదు. ఏ వ్యవస్థలోనైనా అందరి వ్యక్తిగత సమస్యలు తీర్చడం అసాధ్యం. ఎంత చేసినా కొన్ని మిగిలి పోతూనే వుంటాయి. అంత మాత్రాన వ్యవస్థ వైఫల్యం అని సూత్రీకరించడం తొందర పాటు. సోవియట్ రష్యాలో, చైనాలో వ్యక్తిగత సమస్యలే లేకుండా నడిచిందా ప్రజా జీవితం?

***

అడవిదొంగ వీరప్పన్ చావు వార్తను ప్రసారం చేయడంలో టివి ఛానళ్లు చూపిన అత్యుత్సాహం కడుపులో దేవినట్లుగా వుండింది. తెల్లవారి లేవగానే ఈ వార్త కన్పించింది ప్రతి టివి ఛానళ్లలో. అర్ధరాత్రి ఎప్పుడో వార్తలు మొదలైనా అధిక భాగం జనం చూసింది పొద్దునే. తెల్లవారగానే చావు వార్త వినవలసి రావడమే కొంత ఇబ్బంది కల్గించే విషయం; ఆ వార్త కూడా అత్యంత భయానకంగా చూపించడం మరీ దారుణం. వీరప్పన్ కణత మీద గాయాన్ని దగ్గరగా చూపించడానికి కెమెరాను అతడి ముఖం మీదనే నిలిపి వేశారు. ఆ ముఖమంతటా రక్తపు మరకలు; వాటి మీద ఈగల గుంపులు. ఆ దృశ్యం చూస్తే, అదీ అంత పొద్దుగాల - కడుపు దేవినట్లు కాక ఎట్లా వుంటుంది చెప్పండి?

నేర సంబంధిత వార్తలు ప్రసారం చేసేటప్పుడు రక్తపు మడుగులు చూపనిదే వార్తకు బలం చేకూరదన్న అభిప్రాయం మన టివి ఛానల్ అధిపతులకు బలంగా వున్నట్లుంది. మామూలు రోడ్డు ప్రమాద దృశ్యాల విషయంలోనూ ఇదే తీరులో ప్రవర్తిస్తున్నారు వారు. చిట్లి పోయిన తలకాయలు, చిదురు చిదురైన మెదళ్ళు, తెగిపడిన కాళ్ళు, చేతులు, నుజ్జు నుజ్జుగా మారిన శరీర అవయవాలు టివిలలో చూపించవలసిన అవసరం వుందా? ఎక్కడి సాంప్రదాయం ఇది? ఎందుకు వాటికింత రక్త దాహం? నేరం వల్ల సమాజానికి జరిగే నష్టం కంటే ఈ దృశ్యాల ప్రసారం వల్ల జన జీవితంపై అధిక దుష్ప్రభావం కలుగుతున్న సంగతి ఎవరూ పట్టించుకోవడం లేదు. పాత రోజులలో ఒక్క రక్తపు బొట్టు కన్పిస్తే సెన్సార్ సర్టిఫికేట్ నిరాకరించే వారట. ఇప్పుడు రక్తపు స్నానాలు సాధారణ దృశ్యాలై పోయాయి. సినిమాలలో అంటే - మనకు ఇష్టం వుంటే చూస్తాం; లేక పోతే లేదు. కానీ టివి అంటే ఇష్టం వున్నా లేకపోయినా చూడక తప్పదు. ప్రపంచంలో మరే దేశంలో కూడా టివి ఛానళ్లు ఇంత జుగుప్సాకరంగా ప్రవర్తించవు. అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ మీద యుద్ధం చేసినప్పుడు కొన్నివేల మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ బిబిసిలో కాని, సిఎన్ఎన్‌లో కానీ ఒక్క చావు దృశ్యం చూశామా మనం? ఇప్పుడు ఇరాక్‌లో ఎందరు అమెరికన్ సైనికులు హతం కావడం లేదు. బాంబ్ దాడులలో, తుపాకీ తూటాలకు చస్తున్న వారి శవాలను ఏ టివి ఛానల్ అయినా దగ్గరగా చూపుతున్నదా? వార్తా ప్రసారాల విషయంలో పాశ్చాత్యులు పాటించే నిగ్రహం మనం ఎందుకు పాటించలేక పోతున్నాము? ఇవి ప్రభుత్వ నిషేధాలు, నియమాలతో జరిగేవి కావు? ఎవరికి వారు స్వయం నిగ్రహం పాటిస్తేనే సాధ్యం. ఆ మాత్రం జాగరూకంగా నడుచు కోలేమా మనం?

వెంకయ్యా

2వ పేజీ తరువాయి

యించి మరీ పథకాలకు మంజూరు చేయించారు. ప్రధానమంత్రిని కూడా వదిలి పెట్టలేదు. అందరు నేతలను నెల్లూరుకు తీసుక రావాలని ఉబలాట పడేవారు. ఆయన చూపిన ఆ చిత్తశుద్ధి, ఆ తపన ఆయన పట్ల నెల్లూరీయులలో అభిమానాన్ని మరింతగా పెంచాయి. అందువల్లనే ఆయన పదవీ నిష్క్రమణ పట్ల నెల్లూరులో అంత విషాదం తాండవించడం.

ఇటువంటి అవకాశం నెల్లూరు జిల్లా వాసులకు ఇప్పట్లో మరొకసారి వస్తుందని ఆశించలేము. ఆ ఆస్కారమే లేదన్నది నిజం. వెంకయ్యనాయుడు గారి ఢిల్లీ ప్రాభవం కొద్ది కాలమే అయినా దాని ముద్ర మాత్రం నెల్లూరు మీద చాలా కాలం వుంటుంది. భావితరాల వారు కూడా గర్వంగా చెప్పుకునే తీరులో జనం మనసులలో నిలిచి పోతుంది.

Prime Land for sale

తిరుపతి పట్టణంలో లోకల్ బస్టాండ్ ప్రక్కన, టిటిడి శ్రీనివాసం సత్రం దగ్గర, అలిపిరి బైపాసు రోడ్డుకు ఎదురుగా S.No:24/2 మరియు 26/3లో ప్రక్క ప్రక్కనే వున్న ఒక్కొక్కటి 47సెంట్లుగల రెండు ఖాళీ స్థలములు అమ్మబడును. ఆసక్తిగలవారు నేరుగా సంప్రదించగలరు. (Brokers Excuse)

ఫోన్: 09880496888

అమ్మకమునకు

మంచినీటి వసతి కలిగి, ఒక సంవత్సరం వయస్సు యూకలిప్టస్ చెట్లు వున్న 20 నుండి 40 ఎకరముల పొలము విడివలూరు మండలంలోని రామతీర్థంలో అమ్మకమునకు కలదు.

సంప్రదించుటకు : 98495 90800, 98490 48169, 0861 - 2312960

VR CHILDREN'S ACADEMY

మీ పిల్లల యొక్క సృజనాత్మక దృక్పథాన్ని వెలికి తీయడానికి, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి వి.ఆర్.చిల్డ్రన్ అకాడమి మీకు దోహదపడుతుంది.

విజయదశమి రోజు

Play Class, L.K.G., U.K.G.కి అడ్మిషన్లు జరుగును. డొనేషన్లు లేవు. మీరు మా పాఠశాలను పరిసరాలను సందర్శించి చెన్నైలోని 'కళాక్షేత్రం'లో శిక్షణ పొందిన మా ఉపాధ్యాయులను కలసి మాట్లాడి, ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని ఆశిస్తున్నాము.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 2320 300, 2321 515. Extn.No.27.


గమనిక: అన్ని తరగతులకు కూడా ఆ రోజు నుండే అడ్మిషన్స్ జరుపబడును.

శ్రీమతి పులిమి పద్మజారెడ్డి, యమ్.ఎ. (ఇంగ్లీషు) యం.ఇడి., ఎర్లీ చైల్డ్ హుడ్ ఇన్ మాంటిసోరి, హుస్టన్. U.S.A. డైరెక్టర్

శ్రీ ఆనం వివేకానందరెడ్డి, సెక్రటరి అండ్ కరస్పాండెంట్

శ్రీ షిర్డి సాయిబాబా వారి విజయదశమి మహా సమాధి ఉత్సవములు

23.10.2004 శనివారం నుండి 26.10.2004 మంగళవారం వరకు జరుగును



23.10.2004తేది నుండి 25.10.2004 వరకు ప్రతి రోజూ బాబా వారికి ఉదయం 7.30 గంటల నుండి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, సహస్రనామ పూజలు జరుగును. పై పూజలలో పాల్గొను భక్తులు మందిర గుమస్తా వద్ద రూ.50లు చెల్లించి తీర్థప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.

23.10.2004తేది ఉదయం 6.30 గం॥ల నుండి 24.10.2004తేది ఉదయం 6.30 గం॥ల వరకు "ఓంసాయి శ్రీసాయి జయజయసాయి" ఏకాహం జరుగును.

24.10.2004తేది ఉదయం 7 గం॥ల నుండి 25.10.2004తేది ఉదయం 7గం॥ల వరకు "శ్రీసాయిబాబా వారి సచ్చరిత్ర పారాయణం" 24గం॥లు జరుగును. పై పారాయణంలో పాల్గొను భక్తులు మందిర గుమస్తా వద్ద పేర్లు నమోదు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

26.10.2004 మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి అన్నదాన కార్యక్రమము జరుగును. పై అన్నదాన కార్యక్రమమునకు భక్తులు తమకు తోచిన విధంగా విరాళములు ధన రూపంలో గానీ, వస్తురూపంలో గానీ ఇచ్చి సహకరించి శ్రీ సాయినాథుని కృపకు పాత్రులుగుదురని కోరుచున్నాము.

కార్యవర్గము : **శ్రీ షిర్డి సాయిబాబా మందిరము**

గాంధీనగర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 2327771

త్రివిధ దోషాలతో పీరిశ్రేములు దివాలా

వి.వెంచలనాయుడు నెల్లూరు

* నాలుగేళ్ల క్రితం చిన్న పరిశ్రమ పెట్టాను. ఫ్యాక్టరీ దివాలా తీసింది. అప్పులు మాత్రం మిగిలాయి. కారణమేమిటి?

మీరు తొందరపడి ఒక నిర్ణయానికి రాకండి. జీవితంలో ఇలాంటివి సహజమే! మీ ప్లాను ప్రకారం మీ ఫ్యాక్టరీకి 'త్రివిధ' దోషాలున్నాయి. నైరుతి వీధి పోటుంది. గ్రహస్థితి ప్రకారం మీదిప్పుడు 'రాహుదశ' ఇవన్నీ చాలు. ఇలాంటి పరిస్థితి కలుగుతుంది. మీరు 'శక్తి' ప్రణవపూజ చేయించండి. మీ పరిస్థితి బాగు పడుతుంది.

వాసు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 2338159

4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

ఆర్.జానకీరాణి నెల్లూరు

* ప్లాటుకొని ఇల్లు కడుతున్నాము. సడన్‌గా యాక్సిడెంటులో మా వారు పోయారు. బిల్డింగ్ ఆగిపోయింది. నా పరిస్థితి, పిల్లల పరిస్థితి ఏమిటి?

మీ ప్లాను ప్రకారం నైరుతి అగాధం అయింది. వాయువ్యంలో సెప్టిక్ ట్యాంకు రెండవ అగాధమయింది. మీ పరిస్థితికి కారణం ఇవే!

పి.విజయలక్ష్మి నాయుడుపేట

* ఇల్లు పూర్తవుతోంది. చిదిముడు లిక్కువయ్యాయి. పెద్దాడు అస్వస్థత పాలయ్యాడు. ఒకాయన్ని పిలిపిస్తే ఇంట్లో వాస్తు బాగుందని చెప్పాడు. ప్లాను పంపిస్తున్నాను.

మీ ఇంట్లో ఈశాన్యం లోపించింది. నైరుతి, వాయువ్య దీపాలున్నాయి. తూర్పు ఆగ్నేయ ద్వారం, దక్షిణ నైరుతి ద్వారం అస్సీ దోషాలే.

జె.కమల సూళ్లూరుపేట

* అష్ట భుజాల విషయం ఇంతకు ముందు రాశారు. బిల్డరు మాటలు విని మోసపోయాము. అంగడి దివాలా తీసింది. తాయన అస్వస్థత పాలయ్యారు. మాకేది దిక్కు?

మీ ఉత్తరం, ప్లాను అందాయి. మీకు స్వయంగా చెప్పినా అర్థం చేసుకోకుండా బిల్డరు వలలో పడ్డారు. మిద్దెపై నైరుతిలో మరోగది కట్టి, దానిపై మరో వాటర్‌ట్యాంక్ కట్టండి. మీరు 'శక్తి' యంత్రం తీసుకోండి. పశ్చిమ దోషాలు యజమానికి ప్రాణగండం, ఉత్తర లోపాలు దివాలా! తూర్పు లోపాల వల్ల పిల్లల భవిష్యత్తు నాశనమవుతుంది.

వి.ఇందుమతి తడ

* ఇంటికెదురుగా తూర్పు వైపు సెప్టిక్ ట్యాంకు రావచ్చా?

సెప్టిక్ ట్యాంకును తూర్పు ఉచ్ఛ భాగంలో అండర్ గ్రౌండ్‌లో నిర్మిస్తే, సింహ ద్వారానికి కాదు కదా? ఏ ద్వారానికి ఎదురొచ్చినా ఫర్వాలేదు.

వైశాలజాకుమార్ వింజమూరు

* యంత్రమహిమాన్వితం ఎట్లా అవుతుంది?

మీ దేవుడి పటాలు ఎట్లా మహిమాన్వితమవుతాయి? అలాగే యంత్రం కూడా! ధూపం, దీపం, నైవేద్యం 'మంత్ర యుక్త శ్లోక' పూజా విధానం దేనికైనా 'మహిమల్ని' కల్పిస్తాయి. మీ పుట్టిన తేదీ, చేతిముద్రలూ పంపితే, నవరత్న ధారణ, మీ భవిష్యత్తునూ రాస్తాను. రిటర్న్ కవర్, స్టాంపులు పంపండి.



నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాలికల క్రీడోత్సవాల్లో మూడవ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టుకు షీల్డ్ బహూకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు.



నెల్లూరులో జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో ఎమ్మెల్యేలు రామనారాయణరెడ్డి, మాగుంట పార్వతమ్మ, లక్ష్మయ్యనాయుడు, నెలవల సుబ్రహ్మణ్యం, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి తదితరులు.

బుచ్చి దేశం

5వ పేజీ తొరవ

వెలిగించాడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బుచ్చి తెలుగుదేశం పార్టీ అనాధలా అయిపోయింది. గత ఎన్నికలలో దేశం తరపున మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ ధనమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నెల్లూరు ప్రభాకరరెడ్డిలు స్వామికార్యం, స్వకార్యం నెరవేరేలా పార్టీకి పనిచేశారు. బీద మస్తానరావు ఓడిపోవడంతో వీరందరూ పూర్తిగా కనుమరుగు కాగా ప్రస్తుతం బుచ్చి దేశానికి సర్పంచ్ టంగుటూరి మల్లారెడ్డే దిక్కయ్యారు. ఆయన మాత్రం దేశం కార్యకర్తల కోసం పంచాయతీ కార్యాలయంలో కూర్చొని, ఎక్కడెక్కడ నీళ్లు కావాలో, ఎవర్ని పట్టుకుంటే పైపులైనుకి నిధులొస్తాయని ఆలోచిస్తుంటారు. మరి మల్లారెడ్డి కూడా ఎందువల్లనో ఇటీవల జరిగిన ఎంపిటీసీకి పోటీ ఇవ్వలేక పోయాడు. అంటే ఒక చిన్న ఎంపిటీసీ స్థానానికి గెలవడం అటుంచితే అభ్యర్థిని సైతం పోటీకి పెట్టలేక పోయారంటే బుచ్చి దేశం పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. బుచ్చి తెలుగుదేశం నాయకత్వం లేక అల్లాడుతుండగా కాంగ్రెస్ బహు నాయకత్వంతో గందరగోళ పడుతుంది.

బండెల దొడ్డి

5వ పేజీ తొరవ

ఊడుతూ ప్రమాదకరంగా తయారవడంతో పాటు ఒక ప్రక్క గోడలు కూలిపోయాయి. ఈ పరిస్థితిని ఊహించిన ఉపాధ్యాయులు, ఇదివరకే అధికార్లకు తెలిపారు. అధికార్ల చొరవతో కొత్తూరులో నూతన పాఠశాల భవన నిర్మాణం సంవత్సరం క్రితమే మొదలైంది. గోడల వరకు పూర్తయినప్పటికీ విద్యా కమిటీ ఛైర్మన్, కాంట్రాక్టర్‌కు మధ్య తలెత్తిన గొడవల కారణంగా నిర్మాణం ఆగిపోయింది. తడుపరి దీని నిర్మాణం కొనసాగించకుండా అలాగే గాలికొదిలేశారు. ఈ క్రమంలో శిథిలమై ప్రాణాపాయకరంగా పస్తు బసాండు బడిని విద్యారుల కేమం రీత్యా ఖాళీగా వున్న మహిళా మండలి భవనంలోకి మార్చారు. ఇక్కడ గదులు రెండే వున్నప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో ఐదు తరగతుల విద్యార్థులకు కలగూర గంపలా ఉపాధ్యాయులు పాఠాలు చెప్పు కాలం నెట్టుకొస్తున్నారు. మండలి ప్రాంగణంలో బోరు పాడై వున్నా కొత్తూరులో గల మంచినీటి కొళాయిల ద్వారా విద్యార్థుల తాగునీటి అవసరాలు తీరుస్తున్నారు. నూతన పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తిగాక జాప్యం జరిగినందు వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పడుతున్న బాధలు గమనించి తక్షణమే నూతన పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా వుంది.

లంచాల జిలగ

5వ పేజీ తొరవ

రూపాయి చూపి ప్రతినెల పూర్తి జీతాన్ని డ్రా చేస్తూ వచ్చారు. ప్రతి ఏడాది ఎస్‌సి, ఎస్టీ, బిసి విద్యార్థులకు చెల్లించే ట్యూషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, తిరిగి ఇచ్చే ఎగామ్ ఫీజులతో పాటు స్కాలర్‌షిప్‌లను సైతం విద్యార్థులకు పంచకుండానే మొత్తం తానే బొక్కేసేవాడు. ఎఫ్‌ఎసి ప్రిన్సిపాల్‌గా కొనసాగుతూనే నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పదవిని చేపట్టి కేడెట్స్‌కు క్యాంపులు నిర్వహించడం లేదు. ప్రతి ఏడాది క్యాంపులకుగాను వచ్చే వేలాది రూపాయలను డ్రా చేసుకుంటూ దిగమింగేస్తున్నాడు. 2000 నుంచి 2002 వరకు ప్రతి ఏడాది చేపట్టిన కాంట్రాక్టు లెక్చరర్ల భర్తీలో ఒక్కొక్క పోస్టుకు 10వేల రూపాయలు వసూలు చేసి పోస్టింగు ఆర్డర్ ఇచ్చేవాడు. కళాశాల ఎఫ్‌ఎసిగా వున్న సమయంలో తన ఆర్జిత సెలవును ఆర్జేడి మంజూరు చేయాల్సి వుండగా నిబంధనలకు విరుద్ధంగా తనకు తానే మంజూరు చేసుకొని నిధులు డ్రా చేసుకొన్న అవినీతి ధైర్యశాలి. కళాశాల అభివృద్ధిలో భాగంగా ఇతని పర్యవేక్షణలో జరిగిన 24లక్షల రూపాయల పనుల నాణ్యతకు కాంట్రాక్టర్లు తూట్లు కొట్టినా బాగున్నాయంటూ 'శాటిస్‌ఫాక్టరీ' సర్టిఫికేట్లు ఇచ్చి సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి భారీ కమీషన్లు గుంజి నిబంధనలకు పీళ్లాడిలాడు. ఆ కాంట్రాక్టర్ల దగ్గర రుచిమరిగిన అవినీతి పాఠాలతో ఏకంగా బినామీ పేరుతో తానే కాంట్రాక్టరు అవతారమెత్తి 2 లక్షల రూపాయల మెయింటెనెన్స్ పనులు చేపట్టకుండానే చేసినట్లు రికార్డుల్లో కొక్కించి నిధులు దోచుకున్నాడు. ఈ అవినీతి తెలుగు తిమింగలంపై వచ్చిన అవినీతి ఆరోపణల గూర్చి విచారణ జరపాల్సిందిగా గుంటూరు ఆర్‌జెడి ద్వారా ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టరు నుంచి నరసింహరాజు అధికారికి 8నెలల క్రితం ఆదేశాలు ఇచ్చారు. కాని తెలుగు లెక్చరర్ అవినీతిని కొంత తగిలించుకొన్న ఆ డివిజినల్ విచారణ ఫైలును భద్రంగా అటకెక్కించి ఇటీవల రిటైర్ అయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డివిజినల్ ఉపేంద్రరెడ్డి అటకెక్కిన అవినీతి ఫైలును విస్మరించారు. మళ్లీ ఎఫ్‌ఎసి బాధ్యతలు చేపట్టిన ఇతనిపై చర్యలు తీసుకోవాల్సి వుంది.

చక్కని కవితా సుమాలు

కవితా కుసుమాలు సంపుటిలో 68 కవితలున్నాయి. డా.విశ్వనాధ, ఇరువారం, డా.మన్నవ, వేంపల్లి, అల్ది, కెఎస్ రమణ, కాణిపాకం కె.రామకృష్ణ వంటి హేమాహేమీలతోపాటు, ఎంఆర్. అరుణ, మల్లేశ్వరరావు, షణ్ముగం వంటి వర్ధిష్ణువులూ వున్నారు.

'అచట పుట్టిన చిగురు కొమ్మెన చేవ' అన్నట్లు యువతరం హేమాహేమీలలో ఈ సంపుటిలో పోటిపడింది.

ఎస్.మునిసుందరం, కలువకొలను, కలువగుంట, ఖాసింయూసుఫీ వంటి లబ్ద ప్రతిష్టుల కవితలు సేకరించవలసింది. ఆ కొరత తీర్చి వుంటే, సంపుటి నిండుగా శోభించేది. కవితా సంపుటిని చూశాక ఈనాటి కృషిని సభా, చంద్ర రాజారాం, మహేంద్ర, జయరాం, శంకర రాజు చూడడానికి లేరన్న విషయం గుర్తొచ్చినప్పుడు కనులు కన్నీటి బాండాలవుతాయి. అందరిలోనూ, ఇరువారం లోకనాధం సంగీతజ్ఞుడు హృదయవీణపై 'ఆనందభైరవి'ని అలవోకగా పలకించగలడు. కెఎస్ రమణ ఆధునిక కవితా, కథా ప్రక్రియల్లో ఘటికుడు. అరుణ స్త్రీ జనాభ్యుదయ పరంగా మంచి కథలు రచించి తండ్రి చంద్రా పేరు నిలిపిన కుమార్తె. 'ఐక్యతలోనే అభ్యుదయ' గీతాన్ని పలికించిన కె.రామకృష్ణ నిండుకుండ! అల్ది రామకృష్ణ ప్రతిభా సమన్విత రచయిత 'అన్నం పెట్టిన చేయి' ఈ అంశానికి అద్దం పడుతోంది. డా.మన్నవ, వేంపల్లి కవితలు పాండిత్యపోళీ విలాసాలు! నిజానికి లబ్ద ప్రతిష్టులతో సైతం కొత్త వారు పోటిపడడం ఇది శుభ పరిణామం.

పుస్తక సమీక్ష

కవితా సుమాలు
(చిత్తూరుజిల్లా రచయితల కవితా సంకలనం)
సంకలన కర్త
కె.బాలకృష్ణారెడ్డి
సమీక్షకులు
పాయసం సుబ్రహ్మణ్య మహర్షి
ప్రతులకు: చిత్తూరు జిల్లా రచయితల సంఘం, చిత్తూరు -2
పేజీలు: 74 వెల: రూ.30/-

కవితా సంపుటిలో చాలా కొత్త ముఖాలున్నాయి! అయితే కలాలు వాడివి! వారిని మా కట్టమంచి అన్నయ్య, మా అమ్మాయి ఎంఆర్ అరుణ ప్రగతి పథంలోకి నడిపించగలరని నమ్ముతూ, చిత్తూరు కథల కాణాచి, కథా మాణిక్యాల పేటిని త్వరలో చూడాలని నా ఆశ! తీరుస్తారని నమ్మకం!!

సినిమా

పాపం! సెలీనా ప్రియుడు!!

చిక్కని భామగా క్రేజ్ తెచ్చుకొన్న బాలీవుడ్ హీరోయిన్ సెలీనాను సినీ హీరోయిన్ చేసింది ఆమె ప్రియుడు అలెక్స్. అలెక్స్‌కు స్విట్జర్లాండ్‌లో పెద్ద పెద్ద వ్యాపారాలున్నాయి. సెలీనా జెట్లీ కోరిక తీర్చడం కోసం పెద్ద మొత్తం ఖర్చు చేసి ఆమెను బాలీవుడ్ హీరోయిన్ చేశాడు. కాని సెలీనా ప్రతి సినిమాలోనూ బ్రా, కట్‌డ్రాయర్‌తో కనిపిస్తుండడాన్ని అలెక్స్

దిగులు పడ్డాడు

జీర్ణించుకోలేక పోతున్నాడు. దీంతో ఇద్దరి మధ్య రేగిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. సెలీనాను అలెక్స్ - నర్గీస్, మీనాకుమారి, మధుబాలలా చూడాలనుకొన్నాడట. కాని సెలీనా అంగాంగ ప్రదర్శనలు తట్టుకోలేక విషయం మడిగితే ఆమె మాత్రం నీ మగబుద్ధి కొద్దీ నన్ను అవమానిస్తున్నావు, నేనేమీ బరితెగించలేదు. నాకు దేవుడిచ్చిన

తరువ 11వ పేజీలో

డేటింగ్‌కు నేను ఓ.కే

ప్రేమికులు పెళ్లి చేసుకోకుండానే శారీరకంగా సుఖపడడాన్ని డేటింగ్ అంటారు. ఇది పాశ్చాత్య పద్ధతి. నరసింహ నాయుడు ఫేం ప్రీతి జింగ్యాని డేటింగ్ తప్పు కాదంటుంది. నిర్మాత ముస్తాక్‌ను రెండేళ్లుగా ప్రేమిస్తున్న తమె ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నట్లు చెబుతుంది. ఈ విషయమై మాట్లాడుతూ ప్రేమికుల మధ్య నమ్మకం

పిగ్గిడిచిన జింగ్యానీ

వుండాలే గానీ డేటింగ్ తప్పు కాదు. సినీ హీరోయిన్లకు ఇదెంతో అవసరం. పెళ్లి చేసుకొంటే సినిమా ఛాన్సులుండవు. డిమాండ్ వుండగానే పెళ్లి చేసుకొంటే సంపాదన లేకుండా పోతుంది. అగ్రిమెంట్ సినిమాలు పూర్తి కాను ఏళ్లు పడుతుంది. అంతకాలం శరీర సుఖం లేకుండా వుండగలమా? అందుకే డేటింగ్ నా దృష్టిలో తప్పు కాదంటుంది.

వీరు పోకిరి డైరక్టర్లు

తెలుగు సినీ పరిశ్రమలో కుర్ర డైరెక్టర్ల వెకిలి చేష్టలు భరింపరాని విధంగా వున్నాయని హీరోయిన్ రక్షిత వాపోయింది. సినిమా హీరోయిన్లు ప్రేమో, దోమో, సెక్స్ అనుభవమో లేకుండా వుండడం అరుదు. హీరోయిన్ల పర్సనల్ విషయాలేమైనా హీరోయిన్‌ను డైరెక్టర్ బాగా ట్రీట్ చేయాలి. వేశ్యలుగా ట్రీట్

రక్షిత వెల్లడి

చేయకూడదు. కాని దర్శకుడిగా ఒక సినిమా హిట్టవగానే వాళ్లే దర్శక - నిర్మాతలై పోయి నటన పరంగా కాకుండా పర్సనల్‌గా హీరోయిన్‌లను మానసికంగా హింసిస్తున్న శాడిస్టులయ్యారు. అందువల్లే కొంతమంది తెలుగు కుర్ర డైరెక్టర్ల సినిమాల్లో నటించకూడదనుకొన్నాను. నన్ను గౌరవంగా చూసు

తరువ 11వ పేజీలో



'యువసేన'లో భరత్, గోపిక

కాసులిస్తే అందాలు వలిచిస్తా

తొలిచిత్రం 'ఇష్టం' ఫట్‌మన్నా తరువాతి చిత్రాలు హిట్ కావడంతో హీరోయిన్ శ్రియ తెలుగు పరిశ్రమలో నిలదొక్కుకొంది. తాగూర్ చిత్ర విజయం తర్వాత బాగా బిజీ అయ్యింది. ఈ బిజీ వెనుక కొన్ని ట్రిక్కులను శ్రియ అనుసరిస్తుందంటున్నారు.

శ్రియ

ఒకటి - నిర్మాతలను రెమ్యునరేషన్ డిమాండ్ చేయడం లేదు. మీ సినిమా రేంజ్ ప్రకారం నాకెంత ఇవ్వదలచుకొన్నారో అంతే ఇవ్వండి. మరే డిమాండ్స్ చేయను. డైరక్టర్ గారు ఎలా ఎక్స్‌పోజింగ్ చేయమన్నా... మారు మాట్లాడకుండా చేస్తాను. నేను ఇక్కడే సెటిలై పోయాను కాబట్టి, ఒక్క రోజు కూడా కాల్‌షీట్ ఎగ్గొడతానని మీరు భయపడనవసరంలేదు అంటూ చక్కగా తీపి కబుర్లు చెబుతుంది. ఈ జాగ్రత్తలన్నీ కొత్త హీరోయిన్లకు ఛాన్సులు లేకుండా చేయాలనేగా అంటే అదేమి లేదు. ఆర్తీ, సిమ్రాన్‌లకు సినిమాలుండగా నాకు ఎందుకుండవో చెప్పమంటుంది. ఈ విమర్శతో ఆర్తీ లావని, సిమ్రాన్ బక్క పలుచని హీరోయిన్ అని తనదే సరైన బాడీ అని చెప్పడమేనని మనం భావించాలా?

కరీనా ప్రేమ కరివేపాకేనా?

అశోకా ఫేం కరీనాకపూర్, షాహిద్ కపూర్ల మధ్య ప్రేమ గత కొన్నేళ్లుగా కొనసాగుతుంది. కరీనా, పెద్దక్క కరిష్మా కపూర్‌కు పెళ్లయితే తాను పెళ్లి చేసుకోవచ్చనుకొంది. కరిష్మాకు అభిషేక్ బచ్చన్‌తో పెళ్లి కుదిరినా వివాదంతో ఆగిపోయింది. మళ్లీ కరిష్మాకు పెళ్లయి కరీనాకు రూట్ క్లియర్ అయినా, కరీనా మాటింగ్స్‌లో బిజీగా వుండడం ఒప్పుకొన్న సినిమాలు కంప్లీట్ చేసి పెళ్లి చేసుకుందామనుకోవడంతో కొంత కాలం గడిచిపోయింది. చేతిలో సినిమాలు పూర్తి చేసే సరికి కరీనా ఇంట్లో పెద్దలు షాహిద్‌తో పెళ్లికి ఒప్పుకోక పోవడంతో మళ్లీ సినిమాల్లో బిజీ అయ్యింది. ఇప్పుడు కరీనా ఇంట్లో వాళ్లు ఒప్పుకొంటున్నా షాహిద్ తల్లి ఈ పెళ్లికి ససేమిరా అంటోంది. ఎక్కడైనా సినిమా సెట్‌లో వీరిద్దరూ కలిసి మాట్లాడుకొంటుంటే అక్కడకు వచ్చి నానా రాద్ధాంతం చేస్తుంది. పాపం ఈ ప్రేమ జంటకు ఎప్పటికి పెళ్లయ్యేనో?

తెలుగు సినిమాల్లో నటిస్తానంటున్న కరిష్మా

బాలీవుడ్ భామలు పలువురు తెలుగు సినిమాల్లో నటించను ఉవ్విళ్లూరుతున్నారు. హిందీ సినిమాల్లో గత కొన్నేళ్లుగా నటిస్తున్న కరిష్మాకపూర్ కూడా తెలుగు సినిమాల్లో నటించాలనుకొంటున్నట్లు చెప్పింది. నటనా టాలెంట్‌ను నిరూపించుకోవాలంటే తెలుగు సినిమాలే బెటర్. మంచి దర్శకుడు, మంచి కథను వినిపిస్తే రెమ్యునరేషన్‌తో సంబంధం లేకుండా తెలుగు సిన్మాల్లో నటిస్తానంటూ తన మనసులోని మాట చెప్పింది.

నా అందం ఆనందం

ఎల్లోరా శిల్పాలకు గుండ్రటి ముఖం, కంఖం లాంటి మెడ, నాభొరైన సన్నని నడుము, చక్కనైన నాభి, పొత్తి కడుపుంటాయి. గ్రీకు దేవతల అందాలు ఎల్లోరా శిల్పాల ముందు ఎందుకూ కొరగావు అంటారు చరిత్రకారులు. అటువంటి ఎల్లోరా శిల్పాల కన్నా తన అందాలే సూపర్ అంటుంది విష్ణు సినిమాలో హీరోయిన్ వేదిక. విష్ణు సినిమా

వేదిక

షూటింగ్‌లో వేదికకు, మోహన్‌బాబులకు మధ్య గొడవ జరగడంతో బాలీవుడ్ తనను అక్కున చేర్చుకొంటుందని వేదిక ముంబాయికి మకాం మార్చినా ఫలితం కానరాలేదు. మోహన్‌బాబుతో తగువు పెట్టుకొందని తెలిసి తెలుగులోనూ వేదికకు అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో వేదిక రెండింటికి చెడిన రేవడయ్యింది.

మానం కన్నా ధనం మిన్న

వెండి తెరపై సెక్స్ బాంబ్‌గా పేరుగాంచిన షకీలా సోదరే షర్మిలి. ఈ మధ్య తారకరాముడు, సాంబ చిత్రాల్లో నటించింది. అయితే తమిళంలో 60, మళయాళంలో 45 చిత్రాల్లో నటించిన అనుభవముందామెకు. ఈ మధ్య తెలుగు చిత్రాల్లోనూ బిజీ అయిన షర్మిలిని శృంగార చిత్రాల్లో ఎందుకు నటిస్తున్నావంటే డబ్బు కోసమేనంది. ఆర్టిస్టుగా నేను ఏ పాత్ర అయినా చేస్తాను. గిరి గీసుకొని కూర్చుంటే ఎవరైనా

షకీలా చెల్లి షర్మిలి

మా ఆకలి తీరుస్తారా? శృంగార చిత్రాల్లో నటించడం పెద్ద తప్పేమీ అనుకోవడం లేదు. నాది హిపోక్రసీతో మాట్లాడేతత్వం కాదు. తెలుగులో ఫలానా క్యారక్టర్ అనేం లేదు. డబ్బులు బాగా ఇస్తే అమ్మ క్యారక్టర్ చేయమన్నా చేస్తాను. హీరోయిన్ వేషమైనా వేస్తానంటుంది. వందకు పైగా చిత్రాల్లో నటించిన షర్మిలికి డబ్బుకు కొదవంటే నమ్ముదామా?

కలల కౌగిళ్లలో భరిణి

అభిమన్యు చిత్రంలో హీరోయిన్ భరణి వసపిట్ట. వేషాల కోసం నానా పాట్లు పడుతుంది. తనకింకా 16 ఏళ్లేనంటుంది. నటన అంటే తనకు చాలా ఇష్టమని, మంచి నటిగా పేరు తెచ్చుకోవడం తన ఆశయమంటుంది. తానింకా కలలో కూడా పెళ్లికి సంబంధించిన కలలు కనలేదంటుంది. అయితే రాత్రుళ్లు

ప్రీడకలలతో సతమతం

పిచ్చి పిచ్చి కలలు వస్తుంటాయని; అందుకే పడుకోబోయే ముందు ఆంజనేయ దండకం చదివి; గ్లాసుడు నీళ్లు తాగి నిద్ర పోతానంటుంది.

అభిషేక్ చిలిపి...

ఖుషీ ఫేం భూమిక పంజాబీ అయినా తెలుగు, హిందీలో

తరువ 11వ పేజీలో

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్-21)

త్యాగాలకు ప్రతి రూపాలు మీరు
జాతి గుండెల్లో అమరులయ్యారు

మా కోసం మీరు చేశారు రక్తతర్పణం
మీ త్యాగానికి ఇవే మా అశ్రుతర్పణం

శ్రీ బి.శివధర్‌రెడ్డి, ఐ.పి.ఎస్.
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్

శ్రీ డి.నరసింహారెడ్డి,
డిఎస్పి., నెల్లూరు టౌన్

శ్రీ ఎస్.నజీర్ అహ్మద్,
సిఐ, నెల్లూరు టౌన్

శ్రీ విక్రమ శ్రీనివాసరావు
ఎస్ఐ, వన్ టౌన్

మరియు సిబ్బంది

Nandas Paradise
Nanda Shoppee
Near R.T.C. Bus Stand, Nellore

Nanda's Group

Nandas WORLD A/c Super Market
Near R.T.C. Bus Stand, Nellore
Nanda FANCIES
Chinna Bazaar, Nellore

వారఫలాలు

తేది 23-10-2004 నుండి 29-10-2004 వరకు మేషంలో రాహువు; తులలో కేతువు, రవి, బుధుడు; కన్యలో కుజుడు, గురువు, శుక్రుడు; కర్కాటకంలో శని; కుంభ, మీన, మేష రాశులలో చంద్రుడు సంచరిస్తాడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)


ఆర్థికంగా మిశ్రమ ఫలితాలుంటాయి. గత దీర్ఘకాలిక ఆలోచనల ఫలితాల పట్ల సంతృప్తిగా గడుపగలరు. ఆత్మీయుల సాంగత్యంలో భవిష్యత్ ప్రణాళికలపట్ల దృష్టి సారిస్తారు. గృహ మార్పులు, చేర్పులలో కొంత జాప్యం వుంటుంది. విద్యా రంగంలోని వారికి పురోభివృద్ధి వుంటుంది. స్థిరచరాస్తుల విషయంలో సమయానుకూలత లోపం వల్ల ప్రతిబంధన వుంటుంది. కుటుంబ సభ్యుల ఏకాభిప్రాయం లోపంవల్ల అనవసర మానసిక ఆందోళనతో గడుపవలసి వుంటుంది.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థిక ప్రణాళికలలో ఆచితూచి వ్యవహరించడం అవసరం. జాప్యమైన ముఖ్య ప్రణాళికలలో అతికష్టం మీద సత్ఫలితాలను పొందుతారు. ఆరోగ్య భంగం గూర్చి శ్రద్ధ వహించడం అవసరం. అకారణ కలహాల వల్ల మానసిక ఆందోళన వుంటుంది. క్రీడా, సాహిత్య రంగాలలోని వారికి స్వల్ప ఆటంకాలతో కూడిన సత్ఫలితాలుంటాయి. భవిష్యత్ ప్రణాళికలను వాయిదా వేసుకోవడం మంచిది. వాహన క్రయవిక్రయాలు, గృహనిర్మాణ పనులలో ఆశించిన ఫలితాలున్నా జాప్యం వుంటుంది.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక ప్రణాళికలు అనుకూలించవు. నిర్ణయాలను గోప్యంగా అమలు పరిస్తే సమస్యల నుంచి విముక్తులవుతారు. దగ్గరగా మెలగేవారి వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి లుంటాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపట్ల ఆందోళన వుంటుంది. శుభ కార్యాల ప్రయత్నాలు వాయిదాపడతాయి. రియల్ ఎస్టేట్, పారిశ్రామిక రంగాలలోని వారికి ఆటంకాలుంటాయి. విద్యార్థులకు, ఉపాధి అవకాశాల రంగాలలోని వారికి అధిక శ్రమ, పట్టుదలతో పురోభివృద్ధి వుంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

కార్యాచరణ ప్రణాళికలలో జాప్యమున్నా విజయపథం వైపు ప్రయాణిస్తారు. ముఖస్తుతికి లోబడే పరిస్థితులను అధిగమిస్తే, ఆర్థిక ప్రణాళికలలో సమతౌల్యం పాటిస్తారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం గూర్చి అధిక ధన వ్యయం కాగలదు. ఆర్థికంగా అనవసర ఖర్చులతో సతమతమయ్యే పరిస్థితులుంటాయి. గృహ నిర్మాణ పనులు, స్థిరచరాస్తుల విషయాలు వాయిదా వేసుకోవడం మంచిది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. విద్యా, ఉపాధి రంగాలలోని వారికి అధిక శ్రమ, త్రిప్పట వున్నా ఆశించిన ఫలితాలు నిదానం.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థిక ప్రణాళికలలో ఆటంకాలున్నా అవసరాలకి ధనం అందుతుంది. వైద్య అవసరాలకు ధన వ్యయం వుంటుంది. ఇతరుల వల్ల ముఖ్య ప్రణాళికలలో జాప్యాన్ని నివారింపలేరు. సోదర, ఇతరుల అభిప్రాయాల వల్ల స్థిరచరాస్తుల విషయాలు కొలిక్కిరావు. ఉపాధి అవకాశాల పట్ల సానుకూల ఫలితాలుంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా మెలగడం అవసరం. కోర్టు వ్యవహారాలలో ఆధిక్యత వుంటుంది. విద్య, ఉద్యోగ రంగాలలోని వారికి అభిప్రాయ భేదాలతో ఫలితాలు జాప్యమవుతాయి.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ప్రణాళికలలో జాప్యం వుంటుంది. ఆర్థికంగా సకాలంలో ధనం అందుతుంది. ఆధ్యాత్మిక చింతన, దైవ కార్యక్రమాలలో పాల్గొను అవకాశాలున్నాయి. ఇతరులకు ఆర్థిక సహాయం విషయాలలో సమస్యలు తృన్నమవుతాయి. క్రీడా, కళా రంగాలలోని వారికి వారాంతంలో ఆశించిన ఫలితాలుంటాయి. కోర్టు వ్యవహారాలలో వ్యతిరేక పరిస్థితులుంటాయి. రుణ విముక్తి ప్రయత్నాలలో ఆటంకాలుంటాయి. స్థిరచరాస్తుల విషయాలు కొలిక్కిరావు. ఉద్యోగ రంగంలోని వారికి అధిక శ్రమ, భేదాభిప్రాయాలుంటాయి.

పంచాంగం

అక్టోబరు తిథులు
ఆశ్వయుజ శుద్ధ

23 శని దశమి ప12.23గం.ల వరకు
24 ఆది ఏకాదశి ఉ10.39గం.ల వరకు
25 సోమ ద్వాదశి ఉ9.16గం.ల వరకు
26 మంగళ త్రయోదశి ఉ8.13గం.ల వరకు
27 బుధ చతుర్దశి ఉ7.48గం.ల వరకు
28 గురు పూర్ణిమ ఉ7.39గం.ల వరకు

ఆశ్వయుజ బహుళ

29 శుక్ర పాడ్యమి ఉ8.10గం.ల వరకు

నేలనూతల శ్రీనివాస మూర్తి



తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆత్మీయుల రాకతో సమస్యలపట్ల సంతృప్తిగా గడుపగలరు. ఆర్థిక ప్రణాళికలలో సత్ఫలితాలున్నా ఆడంబర ఖర్చు లధికమవుతాయి. ముఖ్య నిర్ణయాలలో కుటుంబీకులతో ఏకాభిప్రాయ సాధన కుదరక వాయిదాపడతాయి. క్రయ విక్రయాలలో ఆటంకాలుంటాయి. విద్యా, ఉపాధి రంగాలలోని వారికి అవకాశాలకై చేయుప్రయత్నాలలో సానుకూల ఫలితాలుంటాయి. ఉద్యోగులు అధికారుల మధ్య సమన్వయ లోపాలు నివారింపబడతాయి.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థిక ప్రణాళికలలో ప్రతిష్టంభన కొనసాగుతుంది. మీ తెలివితేటలకు, ప్రణాళికా ఆలోచన మార్గాలకు గుర్తింపు వుంటుంది. పెట్టుబడుల వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరించడం మంచిది. ఇతరుల వ్యవహారాలలో తలదూర్చకుండడం అవసరం. భాగస్వామిక ఒప్పందాలు, చర్చలు వాయిదా పడతాయి. ఉపాధి అవకాశాలకై చేసే ప్రయత్నాలలో సఫలీకృతమవుతారు. విద్యా రంగంలోని వారికి ఆటంకాలుంటాయి. కోర్టు వ్యవహారాలు, వాహన, గృహ నిర్మాణ విషయాలలో తీవ్ర జాప్యం వుంటుంది.



ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

శ్రమకు తగిన ఫలితాలతో పాటు ప్రోత్సహించే వ్యక్తుల పరిచయాల వల్ల సంతృప్తిగా గడుపగలరు. ఆర్థిక ప్రణాళికలలో సమతౌల్యం కఠినంగా పాటించాల్సి వుంటుంది. శుభ వర్తమానాలకై చేసే ప్రయత్నాలలో సఫలీకృతులవుతారు. మధ్యవర్తి విషయాలలో చేదు అనుభవాలెదురవుతాయి. వాహన క్రయవిక్రయాలు కలిసిరావు. పారిశ్రామిక రంగంలోని వారికి స్వల్ప ఆటంకాలున్నా పురోభివృద్ధిలో జాప్యం వుంటుంది. విద్యా, ఉద్యోగ రంగాలలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2పాదాలు)

ఆర్థిక ప్రణాళికలలో జాప్యం వుంటుంది. భాగస్వామిక ఒప్పందాలలో ఆచితూచి వ్యవహరించడం అవసరం. నూతనంగా రుణగ్రస్తులుగా మారే అవకాశాలున్నాయని గ్రహించండి. శుభకార్యాలకై చేసే ప్రయత్నాలు గోప్యంగా వుంటాయి. ఉద్యోగులకు స్థాన చలన ప్రయత్నాలు వాయిదా పడతాయి. ఉపాధి అవకాశాలలో సఫలీకృతులు కాలేరు. వాహన, స్థిరచరాస్తుల క్రయవిక్రయాలలో మిశ్రమ ఫలితాలుంటాయి. గృహ నిర్మాణ, పారిశ్రామిక రంగాలలోని వారికి ఆర్థిక విషయాలలో ప్రతిష్టంభన వుంటుంది.



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

కార్యాచరణ ప్రణాళికలలో తీవ్ర నిరుత్సాహ దిశగా ఫలితాలుంటాయి. మీ నిర్ణయాల వల్ల కుటుంబ సభ్యులతోను, ఆంతరంగీకులతోను అభిప్రాయ భేదాలు ఏర్పడుతాయి. క్రయవిక్రయాలు ఆశించినంతగా వుండవు. అధిక శ్రమ, పట్టుదలతో ముందుకు సాగితే ఫలితాలను పొందుతారు. కుటుంబ సభ్యుల సహకారంతో పురోభివృద్ధి వుంటుందని గ్రహించడం అవసరం. విద్యా రంగంలోనివారికి ఆశించిన ఫలితాలు నిదానం. వాహన, స్థిరచరాస్తుల విషయాలలో ఆచితూచి వ్యవహరిస్తే సమస్యలుత్పన్నం కాకుండా ఫలితాలను పొందవచ్చు.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికంగా సత్ఫలితాలకు వేచిచూడవలసిందే. తొందరపడక ఆర్థిక వనరులపై శ్రద్ధ వహిస్తే రుణగ్రస్తులు కారు. ఉద్యోగ రంగంలోనివారికి ఊహించని విధంగా ఆర్థిక ఒడిదుడుకులకు లోనవుతారు. ఇతరుల విషయాలకు దూరంగా మెలగాలి. స్థిరచరాస్తుల, వాహన క్రయవిక్రయాలలో సత్ఫలితాలకై వేచిచూడాలి. అంత రంగీకుల, శ్రేయోభిలాషుల పరస్పర సహకారంతో వారాంతంలో కొంత వరకు సమస్యా ఉపశమనం పొందుతారు.

జనవాణి

3వ పేజీ తొరవ

టనలు పునరావృతం కాకుండా చూడాలి.

హైదరాబాద్‌ప్రొఫెసర్ నాగరాజరావు

వీరప్పన్‌కు తగిన శాస్తి

20ఏళ్లకు పైగా కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా తయారైన చందనపు స్మగ్లర్ వీరప్పన్ ఎట్టకేలకు హతుడయ్యాడు. 2002 సంవత్సరానికే వీరప్పన్‌పై టాడాతో సహా 150 కేసులు దాకా నమోదై వున్నాయి. వీరప్పన్‌ను పట్టుకోవడానికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వ్యయపర్చినా, ప్రభుత్వాల మధ్య సమన్వయ లేకపోవడం వల్ల ఇన్నాళ్లూ ఈ అడవి దొంగకు కోరని వరమైంది. నూరుగొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానతో సరిలా చివరికి వీరప్పన్ కథ అంతమవడం ఆశ్చర్యకరంగానే వుంది. ఈ ఘన కార్యాన్ని సాధించిన తమిళనాడు ఎస్‌టిఎఫ్ చీఫ్ విజయకుమార్ అభినందనీయుడు.

నెల్లూరు *జె.పోలిరెడ్డి*

సెంట్రల్ లైటింగ్‌ను విస్తరింప చేయాలి

నెల్లూరు టౌన్‌లోని రెండు, మూడు ప్రాంతాల్లోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఇది ఎంత మాత్రం సబబు కాదు. మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద నుంచి అయ్యప్పగుడి వరకు మలివిడతలో సెంట్రల్ లైటింగ్‌ను విస్తరింపజేయాలి. పొదలకూరురోడ్డు వైపు టౌన్ బాగా విస్తరించినందున ఈ ప్రాంతంలోనూ సెంట్రల్ లైటింగ్‌ను వేయించాలి. హైమాస్ట్ లైట్లు టౌన్‌లోని కొన్ని సెంటర్లలో పెట్టి అతి ముఖ్యమైన పెద్దాస్పత్రి వద్ద ఏర్పాటు చేయక పోవడం బాధాకరం.

నెల్లూరు *బి.శివరాంసింగ్*

అత్తా కోడళ్ల వైరుధ్యం

అత్తగారు తన కుమార్తెను అభిమానించినట్లే కోడలిని ఆప్యాయంగా చూసుకోవడం, అలాగే కోడలు తన తల్లిని గౌరవించినట్లే అత్తగారిని గౌరవించడం అన్ని విధాల శ్రేయస్కరమని అందరికీ తెలుసు. కానీ సాధారణంగా అలా జరగడం లేదు. కోడల్ని దబాయించడం తన హక్కు, అన్నట్లుగా అత్తగారు భావించడం సర్వ సాధారణం. ఇటీవల చాలామంది కోడళ్లు అత్తగారిని ఎదిరించి గర్వంగా ఫీల్ కావడం కూడా సహజంగా జరుగుతూ వుంది. ఈ విధమైన అత్తా, కోడళ్ల వైరుధ్యం మూలంగా ఎన్నో కుటుంబాలు సర్వ నాశనమవుతున్నాయి. నూతన దంపతులు సెక్సాలజిస్టును సంప్రదించి కౌన్సిలింగు పొందితే ఒక ప్రయోజనముంది. ఈ కౌన్సిలింగు మూలంగా భార్యా, భర్తల మధ్య అన్యోన్యత పెంపొందుతుంది. యువ దంపతులు పరస్పరం సహకరించుకొంటూ విజ్ఞతతో అత్తగారి మనస్సును నొప్పించకుండా జాగ్రత్త పడుతూ ఆమె ప్రవర్తనలో గణనీయమైన మార్పును సాధించగలరు.

నెల్లూరు *డాక్టర్ ఐ.రాజగోపాలరెడ్డి*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తొరవ

వర్గాలకు అవకాశమిస్తూ కార్యవర్గం నియమింపబడ్డందుకు సంతోషం. జిల్లా 17లక్షల జనాభాలో సగాటికి సగం 8 1/2 లక్షల జనాభా గల స్త్రీలకు స్థానం ఇవ్వక పోవడం విచారకరం.

ప్రొజెక్టులు వగైరా నీటి పారుదల, పేదలకు బంజర్లు పంపకం, కాంగ్రెస్ భవన నిర్మాణం, మద్య నిషేధం మున్నగు విషయాలలో తగిన కార్యక్రమం నిర్ణయించి కృషి జేతురు గాకయని కొత్త అధ్యక్షులను కోరుతున్నాము.

వాకాటి వీరారెడ్డి సత్రం

ఈనెల 16తేది మద్రాసులో సమావేశమైన ఈ కమిటీలు, ఈ సత్రం ప్రారంభోత్సవం డిశంబరు ఆఖరు వారంలో మద్రాసు ప్రధాని శ్రీకామరాజు నాడారు గారిచే జరిపించాలనీ, అనాడు వాకాటి వీరారెడ్డి గారి ఛాయాచిత్రాన్ని గూడా ఆవిష్కరింప చేయాలని తీర్మానించారట.

ఈ లోపల ఒక కొత్త హాలు గూడా నిర్మించాలనుకున్నారట. బాగానే వుంది. వాగ్దానాలు చేసిన దాతలలో యింకా తమ వాగ్దానాలు చెల్లించని వారు వెంటనే యిచ్చివేసి, యీ మహత్కార్యానికి తోడ్పడుదురు గాక.

ఈ సత్రంలో కేవలం రోగ కారణాలతో వచ్చిన వారే గాక, విరాళాలిచ్చిన దాతలు కూడా మద్రాసు వెళ్లినప్పుడు తలదాచుకోవడానికి నీడ గూడా వుంటుందనే విషయం గమనించతగింది.

ఏమైనా రేబాల చినరెడ్డి గారు, వీరయ్య తోటి ఒకమారు తన కారు దాతల గుమ్మం వద్దకు నడిపిస్తే కొంత రబ్బు వసూలు కాగలదని మా నమ్మకం.

దొంగతో పోరిన స్త్రీ

ఈ నెల 19తేది రాత్రి 2 గంటల ప్రాంతంలో నెల్లూరు దండువారివీధిలో చిన్న కిళ్లీ దుకాణం పెట్టుకొని యుండిన పిల్లా రత్నమ్మ అను 60సం. ముసలామె యింట్లో దొంగ ప్రవేశించి ఆమె మురుగులు పెరుక్కొనుచుండగా ఆమె ప్రతిఘటించి మురుగులు తీస్తున్న దొంగ కుడి చేతిని నోటితో గట్టిగా కొరికి పట్టి వదలకుండా వుండడం వాడు తప్పించుకోవడానికి, మూతంతా గిచ్చినా ఆమె వదలి పెట్టకుండా పెనగులాడడం చివరకు యెట్లాగో దొంగ తప్పించుకోవడం వెంటనే ఆమె ఒక తన్ను తన్నడంతో ఆ దొంగ వెలపట పడడంతో ఆమె తలుపువేసి లోపల తలుపుకు అడ్డం కూర్చోవడం దొంగ వెళ్లిపోవడం జరిగింది. ఇదంతా ఒక అరగంట సేపు నడచింది. చివరకు యేమీ తీసికొని పోలేకనే దొంగ తప్పించుక వెళ్లెను. మణికట్టు మీద కరచిన గాయం వల్ల ఆ దొంగను పోలీసు గుర్తించవచ్చును. ఈ వీధుల్లో పగలు - రాత్రి చిన్న చిన్న నేరాలు జరుగుతున్నవి. దక్షిణాది నుంచి వచ్చిన పనిపాట లేని జనం వల్లనే ఈ చిన్న దొంగతనాలు జరుగుతుండవచ్చు. పోలీసు ఎక్కువ శ్రద్ధ వహించవలెను.

చింతామణి మారింది

అన్ని పాత్రలు స్త్రీలచే ధరింపజేసి, చింతామణి ప్రధాన పాత్రను మాత్రం తాను ధరించి, దిగ్విజయ యాత్రకు పూనుకొన్న అనన్య ప్రతిభా సమన్వితకనకం - పార్టీ 'చింతామణి' చిత్తకార్తె వర్షాటంకం వల్ల, ఈ నెల 28తేది స్వాతికార్తెకు మార్చుకున్నారట.

-చిమ్మపుడు

స్థలాల రేట్లు

4వ పేజీ తొరవ

ఈ మధ్య ప్లాట్లు అమ్మిన రియల్ ఎస్టేట్ల యజమానులెవరూ నిబంధనలు పాటించకుండానే బేరసారాలు కొనసాగించినా మునిసిపల్ టౌన్ ప్లానింగ్ శాఖ పట్టించుకోలేదు.

నగరంలో ఇప్పటి వరకు రెండు వందలకు పైగా అపార్టుమెంట్లు నిర్మితమైనా ఒక్క దానిలోనూ నియమ నిబంధనల పాటింపు లేదు. దీనివల్ల భవిష్యత్తులో ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా పెద్ద ఎత్తున నష్టాలు సంభవించే అవకాశాలున్నాయి. అపార్టుమెంట్లు విచ్చలవిడిగా పెరగడం మూలంగా నగరంలో ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటాయి. మాగుంట లే అవుట్‌లో గతంలో 60 అడుగులలో నీళ్లుండేవి. ప్రస్తుతం 200 అడుగులు త్రవ్వాల్సి వస్తుంది. నగర పాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా మేల్కొని పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రియల్ ఎస్టేట్లు, అపార్టుమెంట్లపై దృష్టి కేంద్రీకరిస్తే ప్రజలకు న్యాయం జరగడంతో పాటు ప్రభుత్వానికి కోట్లాది రూపాయల లాభం వస్తుంది.

రైలు రాకున్నా పడుతున్న గేట్లు

నెల్లూరు నగరంలోని పలు రైల్వే గేట్ల వద్దనున్న కాపలాదారుల అవినీతి మూలంగా ఆ మార్గంలో నడిచే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గేట్‌మెన్‌లు అవినీతికి అలవాటు పడి రైలు రాకున్నా గేటు వేసేస్తున్నారు. నగరంలో విజయమహల్ సెంటర్, అయ్యప్పగుడి, భక్తవత్సలనగర్, కొండాయపాళెం, వెంకటేశ్వరపురం, రంగనాయకులపేటల్లో రైల్వే గేట్లున్నాయి. విజయమహల్ గేటును మినహాయిస్తే మిగతా అన్నీ చోట్ల మామూళ్ల సంస్కృతి కానవస్తుంది. భారీ వాహనాలను చూస్తే చాలు గేట్‌మ్యాన్ గేటు వేసేస్తున్నారు. మామూళ్లు ఇస్తేనే గేటు తీస్తున్నారు. ఈ వ్యవహారమై రైల్వేగేట్ల వద్ద ప్రతినిత్యం గొడవలు జరుగుతున్నాయి. రాత్రిపూట గేట్‌మెన్లు బండ్లు లేకపోయినా గేట్లు తెరవడం లేదు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో గేట్లు దాటాల్సిన వారు పాట్లు పడుతున్నారు. రైల్వేశాఖ ఉన్నతాధికారులు స్పందించి మామూళ్ల వసూలు చేస్తూ వాహనాల రాకపోకలకు అవరోధం కల్పిస్తున్న గేట్‌మెన్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వుంది.

షాంగై సదస్సుకు డాక్టర్ జగదీష్

చైనాలోని షాంగైలో నవంబరు 2 నుంచి 6తేది వరకు జరగనున్న వరల్డ్ ఇంజనీర్స్ సదస్సులో పాల్గొనేందుకు నెల్లూరుకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ జగదీష్‌కు ఆహ్వానమందింది. సదస్సులో డాక్టర్ జగదీష్ పరిశోధనా పత్రం సమర్పించడంతో పాటు రిసోర్సెస్ అండ్ ఎనర్జీ విభాగానికి కో ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. యునెస్కో సొమ్ముతో డాక్టర్ జగదీష్ షాంగై వెళ్తున్నారు.

పొదుపు సొమ్ము స్వాహా చేసిన లీడర్

నెల్లూరు నగరంలోని రామచంద్రాపురం నజీరుతోట ప్రాంతానికి చెందిన పొదుపులక్ష్మి గ్రూపు లీడరు సభ్యులను మోసగించి గ్రూపుకు మంజూరైన నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రూప్‌కు మంజూరైన నిధులన్నీ స్వంత అవసరాలకు వాడుకొంటూ సభ్యులను మోసం చేసిందంటున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులను విచారణ చేయమని గ్రూపు సభ్యులు కోరుతున్నారు.

పూ'జారులు'

5వ పేజీ తొరవ

తమకు బదులు బినామీ, నకిలీ పూజారులను దేవస్థానంలో ఏర్పాటు చేశారు. ఈ విధంగా బినామీ పూజారులుగా నియమింపబడిన వారిలో గురు, చంద్ర అనే పూజారులున్నారు. అమ్మవారి దగ్గర కొంతమంది భక్తులు మంగళసూత్రాలు తదితర బంగారు వస్తువులు వుంచి పూజ చేయిస్తుంటారు. వీటిని తస్కరించడంలో గురుది అందెవేసిన చేయి. ఇటీవల నెల్లూరు రూరల్ మండలం ములుమూడికి చెందిన ఒక జంట తమ బంధువుల పెళ్లి కోసం తయారు చేయించిన మంగళసూత్రాన్ని అమ్మవారి దగ్గర పూజ చేసేటప్పుడు పోయిందంటూ డ్రామాలు ఆడాడు. తీరా వారు ఆ పూజార్ని తన్ని గొడవ చేయడంతో మరలా కొత్తవి చేయించాడట. ఈ విషయం గొడవ రేగడంతో పాత ఇటదేవస్థానంలోకి రానివ్వలేదు. ఇటీవల మళ్లీ గురు హైదరాబాద్ స్థాయి వ్యవహారం నడిపి ప్రస్తుతం జరుగుతున్న నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొంటున్నాడు. అదే విధంగా చందూ అనే స్వామి ప్రత్యేక పూజకు 100రూపాయల టిక్కెట్ తీసుకున్నా సరే అతనికి దక్షిణ రూపంలో వంద రూపాయలు వేయాల్సిందే. లేకపోతే లేనిపోని గొడవలు, శాపనార్థాలు. ఈ చందు మీద అక్టోబరు 1, 16 తేదీలలో పెనుబల్లికి చెందిన పచ్చిపాల మధు, నెల్లూరుకు చెందిన ఒక మహిళ ఇటకి ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం శూన్యం. ఇతని వంతు వచ్చినపుడు భక్తులను ఇబ్బంది పెట్టడం పరిపాటిగా మారింది. ఈ పూజారులు చేసే అక్రమాలకి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ అండ. ఎందుకంటే పూజారుల మాటను పాత ఇటగుమ్మినేని ప్రభాకర్ వినడం లేదని ఆ ఇటను కేంద్రమంత్రి పనబాక లక్ష్మికి చెప్పి బదలీ చేయించారు. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బొన్నవాడ నుంచి ఎవరు పోయి ఏమి చెప్పినా ముందు వెనుక ఆలోచించకుండా అభయాలు ఇచ్చేస్తుండడంతో దేవస్థానంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఎమ్మెల్యే ఇకనైనా బొన్నవాడ దేవస్థానంలో జరిగే కార్యక్రమాల మీద ఒక కన్నేసి వుంచితే బాగుంటుంది.



నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా వద్ద ప్లాట్‌ఫారం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన బాలసుధాకర్, యేసు నాయుడు తదితరులున్నారు.

పెట్రోల్ కల్తీ

4వ పేజీ తొరవ

రేటు 9.50పైసలు కావడంతో ఒక పథకం ప్రకారం కల్తీ కొనసాగి పోతుంది. పక్షం రోజులకొకసారి పెట్రోల్ ధర పెరుగుతుండడం పెట్రోల్ బంకుల యజమానుల పాలిట వరంలా పరిణమిస్తుంది. పెట్రోల్ బంకుల్లో ఇంజన్ ఆయిల్‌లోనూ సగానికి సగం కల్తీ చేస్తున్నారు. రెండు పెట్రోల్ బంకులు మినహాయించి మిగతా చోట్ల లీటర్ పెట్రోల్ పట్టిస్తే 900 మిల్లీ లీటర్లు మాత్రమే ట్యాంకులో వెళ్లేలా రీడింగు బోర్డులో సవరింపులు సైతం చేసుకొని వున్నారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సిన తూనికలు కొలతల శాఖాధికారులు పట్టించుకోకుండా నెల మామూళ్లు తీసుకొని సర్దుకొంటున్నారు. కల్తీ పెట్రోల్ మూలంగా లీటరుకు 70 కిలోమీటర్లు తిరగాల్సిన బండ్లు 50 కిలోమీటర్లతోనే సరిపెట్టుకొంటున్నాయి. దీనికి తోడు త్వరగా బోరుకొస్తున్నాయి. కల్తీ పెట్రోల్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడుతున్నా పట్టించుకొనే వారు లేకుండా పోయారు. జాయింట్ కలెక్టర్ తీరిక చేసుకొని నగరంలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేస్తే వ్యవహారాలన్నీ బయట పడతాయి.

బియ్యం లేవు

4వ పేజీ తొరవ

యించడం వల్ల తమకు కనీస కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని డీలర్లు చెబుతున్నారు. నగరంలో కొత్తగా కార్డులిచ్చిన యలమలవారిదిన్నె ప్రాంతీయులను ఉస్మాన్‌సాహెబ్‌పేట, రామ్‌నగర్‌లోని చౌక దుకాణాలకు, ఎన్టీఆర్ నగర్‌లోని వారికి నవాబుపేటలోని శివాలయం వద్ద షాపును కేటాయించారు. సాలుచింతల ప్రాంతీయులకు రంగనాయకులపేట, చింతారెడ్డిపాళెం డొంక ప్రాంతీయులకు బాలాజీనగర్ మసీదు సెంటర్, మూలాపేట ఇరుగాళమ్మ దేవస్థానం ప్రాంతంలో నివసించే వారికి కుక్కలగుంటలోని రేషన్‌షాపుల్లో రేషన్ ఇస్తామన్నారు. ప్రజల నివాస ప్రాంతాలకు డీలర్లు కనీసం మూడు, నాలుగు కిలో

రేషన్ అడగడం, కేటాయింపు జరగలేదని డీలర్లు చెప్పడం పరిపాటయ్యింది. జాయింట్ కలెక్టర్ కొత్తగా కార్డులిచ్చిన వారికి రేషన్ కేటాయింపుకు చర్యలు తీసుకోవాల్సి వుంది.

సాగునీరు

4వ పేజీ తొరవ

పంపేందుకు తీర్మానించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజశేఖర్, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి, ప్రభాకరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నెలవల సుబ్రహ్మణ్యం, పట్రా ప్రకాశరావు, కొమ్మిలక్ష్మయ్య నాయుడు, మాగుంట పార్వతమ్మ, ఇరిగేషన్ శాఖ ఎస్ఇ త్రిపురేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరిచారా

4వ పేజీ తొరవ

ఈ ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు. నగర జనాభా 5 లక్షలుంటే 1.50 లక్షల మంది ఈ ప్రాంతాల్లోనే వున్నారు. గతంలో వచ్చిన ఆర్ఐడిఎఫ్ నిధులు, ఇప్పుడు మంజూరైన డిఎఫ్ఐడి నిధులు ఈ ప్రాంతాలకు కేటాయించలేదు. నగరంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలంటూ, వెనుకబడిన ప్రాంతాలంటూ నిధులు ఖర్చు పెడుతూ అధ్వాన్న పరిస్థితులున్న ప్రాంతాలను ప్రక్కన బెడుతున్నారు.

భరిణి

9వ పేజీ తొరవ

ఆమె నటించిన చిత్రాలు విజయవంతం కావడంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంది. ఈ మధ్య భూమిక బిగ్ బి, అమితాబ్ కుమారుడు హీరో అభిషేక్ బచ్చన్‌తో రాసుకొని, పూసుకొని తిరుగుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇదే విషయాన్ని ఆమె నడిగితే నాకు లవ్ ఎఫైరా... హవ్వ... నేను నటించే సినిమాల్లోని హీరోలందరితోనూ చాలా ఫ్రెండ్లీగా వుంటాను. నాకు తెలిసిన హీరోలందరితో అభిషేక్ చాలా సరదాగా వుంటాడు. అందుకే అతను భలే చిలిపని స్పెషల్ కామెంట్ చేశాను. మా మధ్య ఎలాంటి లవ్వూ, గివ్వూ లేదు. నేనింకా బాలీవుడ్‌లో ఎదగాలనుకొంటున్నానంది.

పోకిరి డైరక్టర్లు

9వ పేజీ తొరవ

కొనే డైరెక్టర్లు ఇతర భాషల్లో చాలా మందున్నారంటోంది రక్షిత. ఆమెను ఏడిపించిన కుర్ర దర్శకులెవరో పాఠకులు రెండు నిమిషాలు ఆలోచిస్తే తక్కున స్ఫురణకు వస్తారు.

సెలీనా

9వ పేజీ తొరవ

అందాలను తెరమీద ప్రేక్షకులకు విందు చేస్తున్నా గానీ నా అందాలన్నీ నీ సొంతం. నేను నీ దాన్ని, నువ్వు నా మానస చోరుడవంటూ కథలు చెప్పిందట. దీంతో అలెక్స్ ఏం చేయాలో తెలియక దీర్ఘాలోచనలో పడి వున్నాడు.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A. 556/2003 :: O.S.18/99

మలిరెడ్డి శోభారాణి rep. by power of Attorney agent దొడ్ల సుకుమార్‌రెడ్డి... పిటీషనర్లు

Vs

మాగుంట శ్రీనివాసులురెడ్డి (Died)... రెస్పాండెంట్లు

(6) మాగుంట సాయిరెడ్డి
7) మాగుంట సువర్ధ
(8) మాగుంట నవ్య అను వారికి.

సదరు నంబరులో మిమ్ములను వారసులుగా కోరుచూ పిటిషన్ పెట్టియున్నందున, మీకు ఆక్షేపణలున్నయెడల తే29.10.2004ది సైకోర్టులో హాజరై తెలుపుకో వలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : తేది29.10.2004

చదలవాడ దయాకర్
పిటిషనర్ తరపు న్యాయవాది

ఉత్తర క్రియలు

మా తండ్రి శ్రీ మంగాపురం వేణుగోపాల పిళ్ళై గారు
తేది 14.10.2004తేది గురువారం స్వర్గస్తులైనారు. వారి

ఉత్తరక్రియలు

28.10.2004తేది గురువారం గూడూరు మాళవ్యనగర్‌లోని మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఎదురుగా వున్న మా స్వగృహము నందు జరుగును.

మంగాపురం సుధాకర్,
మంగాపురం నిరంజన్ కుమార్,
ADEN, SC Railway, Secunderabad



షేక్ గౌసజాన్ బేగం

జననం : 1.5.1956
మరణం : 24.10.1996

8వ వర్ధంతి

గౌసజాన్!
నిన్ను తలవని క్షణం లేదు
దుఃఖించని దినం లేదు
సదా నీ జ్ఞాపకాలతో జీవిస్తున్న


భర్త : మీరాబాద్ బాషా, కలిచేడు
కుమారులు : రఫీ, ఖయ్యూస్
కుమార్తె : దిల్‌షాదుగం
అత్త : కాలీబీబి

మరియు కుటుంబ సభ్యులు

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం

(అక్టోబర్ - 21)

శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమై
విధి నిర్వహణలో 883 మంది పోలీసులు
మనదేశంలో ఈ సంవత్సరం ప్రాణత్యాగం
చేశారు. వీరిలో 21 మంది మన రాష్ట్రానికి
చెందిన వారు. ఆ అమర వీరులకు
ఇవే మా జోహార్లు



ప్రజాసేవ చేస్తూ విధి నిర్వహణలో
ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులకు
అశ్రు నివాళులర్పిస్తూ...

బి.శివధర్‌రెడ్డి I.P.S.,
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు

డి.నరసింహారెడ్డి
సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, నెల్లూరు టౌన్

ఎస్.కె.నజీర్
సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, L&O నెల్లూరుటౌన్

బి.రవిచంద్ర
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
VI టౌన్ (బాలాజీనగర్) పోలీస్‌స్టేషన్, L&O నెల్లూరుటౌన్

ఎం.డి.నజీర్ బాషా
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
VI టౌన్ (బాలాజీనగర్) పోలీస్‌స్టేషన్, L&O నెల్లూరుటౌన్

మరియు

VI టౌన్ సిబ్బంది

నేటి మన నిశ్చింత జీవనం - వారి అవిశ్రాంత త్యాగఫలం
అందుకే ఆ అమర వీరులను స్మరించుకొందాం

BMR HATCHERIES

Bye Pass Road, Ramamurthy Nagar, Nellore - 524 003. Tel: 0861 - 2326275, 2325515, Fax: 2312603
TNHB Complex, 180 W2, Church Road, Mylapore, Chennai. Tel: 044 - 24661082, 24670733, Fax: 24661374

ఎం.బి.సుబ్బారెడ్డి, కరస్పాండెంట్
శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్
విజయమహల్ ఎదురుగా, నెల్లూరు - 1.
ఫోన్స్: 2329470, 2328824

పి.విజయకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్
MODERN SCHOOL
సంతపేట, నెల్లూరు. ఫోన్స్: 2327788, 2318877

పి.టి.గోపాలాచారి & సన్స్
భారత్ పెట్రోలియం డీలర్లు
మినీబైపాసురోడ్డు, బాలాజీనగర్, నెల్లూరు.
ఎఫ్‌సిఐ గోడౌన్స్ ఎదురు, నార్తరాజుపాళెం, నెల్లూరుజిల్లా